

డిప్యూటీ సీఎం పవన్, హోం మంత్రి అనిత భేటీ

Truth of News

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in

చీఫ్ ఎడిటర్ : మహ్మద్ షఫీ అహ్మద్

IRS PUBLICATIONS

irspublications12@gmail.com

శుక్రవారం 08 నవంబర్ 2024 తిరుపతి

సంపుటి 1 సంచిక 141 పేజీలు 08 వెల: రూ.6.00

Published from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi

## జిల్లా యూనిట్‌గా

# వర్గీకరణ అమలు చేస్తాం

❖ అమలుకు కమిషన్ ఏర్పాటు

❖ సమావేశంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు

**అమరావతి-సూర్య వాస్తవం**

జనాభా దామాషా పద్ధతిలో జిల్లా యూనిట్‌గా వర్గీకరణ అమలు చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు. దీనివల్ల దళితులకు సమాన అవకాశాలు వస్తాయని తెలిపారు. గురువారం వెలగపూడి సచివాలయంలో దళిత ఎమ్మెల్యేలతో సిఎం చంద్రబాబు వర్గీకరణ విషయంలో తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. అనంతరం మాట్లాడుతూ వర్గీకరణ అమలు ద్వారా దళితుల్లోని ఉప కులాలు అందరికీ దామాషా ప్రకారం సమాన అవకాశాలు కల్పించి వారికి ఊతం ఇచ్చేలా పనిచేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో వివిధ రాష్ట్రాలు వర్గీకరణ అమలుకు సిద్ధమాయ్యయని, ఎవరికీ అన్యాయం జరగకుండా జిల్లా యూనిట్‌గా చేయాలనే ఆలోచన ఉందని పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ తొలి నుండీ దళితులకు అండగా ఉందని, జస్టిస్ పున్నయ్య కమిషన్ ద్వారా అంటరానితనం వంటి సామాజిక రుగ్మతలను రూపుమాపామని పేర్కొన్నారు. 2014 తరువాత జిఓ నెంబరు 25తో దామాషా ప్రకారం దళితులకు నిధులు ఖర్చు పెట్టామని వివరించారు. సుప్రీంకోర్టు తీర్పుతో స్పష్టత వచ్చిన నేపథ్యంలో కార్యాచరణ మొదలుపెట్టాలని నిర్ణయించుకున్నట్లు సిఎం పేర్కొన్నారు. దీనికోసం కమిషన్ వేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. అలాగే దళిత వర్గాన్ని పైకి తెచ్చే ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక మొదలు పెడతామని



పేర్కొన్నారు. విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాల ద్వారా సమగ్రాభివృద్ధి సాధ్యమవుతుందని, 2014లో బెస్ట్ అవైలబుల్ స్కూళ్ల ఏర్పాటు కూడా అందులో భాగమేనని అన్నారు. చంద్రన్నబాట పేరుతో దళిత వాడల్లో సిమెంటు రోడ్లు వేశారని ఎమ్మెల్యేలు గుర్తు చేశారు. గత ఐదేళ్లలో దళితవాడల్లో ఒక్క రోడ్డు కూడా వేయలేదన్నారు. అందువల్లే రాష్ట్రంలో రెండుచోట్ల మినహా అన్ని దళిత నియోజకవర్గాల్లో కూటమి అభ్యర్థులను గెలిపించారని తెలిపారు. గ్రామాల్లో ఎక్కువ మంది దళితులు కౌలు రైతులుగా ఉన్నారని, వారికి ప్రభుత్వ ప్రయోజనాలు, పథకాలు అందేలా చూడాలని కోరారు. ప్రభుత్వం చేస్తుందని, ఎమ్మెల్యేలు కంటిన్యూగా ఎమ్మెల్యేగా ఉండేందుకు వీలుగా సంక్షేమ చర్యలు తీసుకోవాలని సిఎం వారికి సూచించారు.

## జమ్ముకాశ్మీర్ అసెంబ్లీలో

# అరుపులు.. కేకలు

- ప్రత్యేక హోదా తీర్మానంపై బీజేపీ రభస

- సభ వాయిదా



**శ్రీనగర్-సూర్య వాస్తవం**

జమ్ముకాశ్మీర్ శాసనసభ గురువారం అరుపులు, కేకలతో దద్దరిల్లింది. ఉదయం సభ సమావేశం కాగానే బిజెపి సభ్యులు ప్రత్యేక హెూదా తీర్మానాన్ని వ్యతిరేకిస్తూ గందరగోళం సృష్టించారు. తీర్మానంపై బిజెపి ఎమ్మెల్యే, ప్రతిపక్ష నేత సునీల్ శర్మ మాట్లాడుతుండగా అవామీ ఇత్తెహాద్ పార్టీ నాయకుడు లంగటే షేక్ కుర్షీద్ వెల్‌లో ప్రవేశించి ఆర్టికల్ 370, ఆర్టికల్ 35-ఎను పునరుద్ధరించాలని డిమాండ్ చేసే బ్యానర్‌ను ప్రదర్శించారు. దీనికి ప్రతిగా బిజెపి సభ్యులు వెల్‌లోకి దూసుకొచ్చి ఆ బ్యానర్‌ను లాగేసుకొని ముక్కలు ముక్కలు చేశారు. గందరగోళం మధ్య స్పీకర్ సభను పదిహేను నిమిషాల పాటు వాయిదా వేశారు. సభ తిరిగి సమావేశమైన తర్వాత కూడా బిజెపి సభ్యులు అరుపులు, కేకలు కొనసాగించారు. సభ్యులు తమ స్థానాలలో కూర్చోవాలని స్పీకర్ పదేపదే కోరినప్పటికీ వారు పట్టించుకోలేదు. ఈ దశలో స్పీకర్ జోక్యం చేసుకుంటూ 'మీరు ప్రతిపక్ష నాయకుడు. మీరు చెప్పేది మేము వింటాం' అని చెప్పారు. అయినా నిరసన కొనసాగడంతో 'మీరు నిబంధనలకు అతీతులేమీ కారు. నిబంధనలు పరిశీలించండి. కొందరు

- మిగతా 2లో..

## సర్పంచులకు

# సముచిత స్థానం

- త్వరలోనే 15వ ఆర్థిక సంఘం నిధులు జమ

- డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్



**అమరావతి-సూర్య వాస్తవం**

రాజకీయ అంశాలను పక్కనపెట్టి సర్పంచులకు ప్రొటోకాల్ అమలు చేస్తూ సముచిత స్థానం ఇవ్వనున్నట్లు ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ పేర్కొన్నారు. పంచాయతీలను స్వయం సమృద్ధిగా మార్చాలనే లక్ష్యంతో ప్రణాళికలు రూపొందిస్తున్నామ న్నారు. గత ప్రభుత్వంలో పంచాయతీలకు రావాల్సిన వేల కోట్లు నిధులు దారి మళ్లించారని, వాటిని ఏం చేశారో కూడా తెలియదన్నారు. ఈ నిధుల విషయంలో ఆర్థికశాఖ అధికారులతో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో గురువారం పంచాయతీరాజ్ ఛాంబర్ నాయకులతో సమావేశమై పలు అంశాలపై ఆయన చర్చించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.750 కోట్లు త్వరలోనే పంచాయతీల ఖాతాలకు జమ చేస్తామన్నారు. స్థానిక

- మిగతా 2లో..

## దేశానికే తలమానికంగా

# ఏపీ విద్యా విధానం

● వికసిత్ భారత్ స్ఫూర్తితో వికసిత్ ఆంధ్రప్రదేశ్ ● మానవ వనరుల అభివృద్ధిశాఖ మంత్రి నారా లోకేష్







**తుళ్లూరు-సూర్య వాస్తవం**

రాబోయే ఐదు సంవత్సరాల్లో ఆంధ్రప్రదేశ్‌లో విద్యా విధానం దేశానికే తలమానికంగా ఉండే విధంగా మార్పులు తీసుకువస్తామని మానవ వనరుల అభివృద్ధి, ఐటీ, ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్స్ శాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. రాజధాని అమరావతిలోని వీఐటీ-ఏపీ విశ్వవిద్యాలయంలో గురువారం ఇంటర్నేషనల్ ఎడ్యుకేషన్ ఫెయిర్ నిర్వహించారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న 50కి పైగా ప్రముఖ అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలు ఇందులో పాల్గొన్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి లోకేశ్ ఎడ్యుకేషన్ ఫెయిర్‌ను ప్రారంభించారు. ప్రధాని

- మిగతా 2లో..

# అంధకారంలో ప్రజలు

- పీసీసీ చీఫ్ షర్మిల



**అమరావతి-సూర్య వాస్తవం:** విద్యుత్ ఛార్జీలు చెల్లించలేక ప్రజలు అంధకారంలోనే బతకాల్సిన పరిస్థితిని కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిందని పిసిసి చీఫ్ వైఎస్ షర్మిల విమర్శించారు. సర్దుబాలు ఛార్జీలకు నిరసనగా విజయవాడలోని పార్టీ రాష్ట్ర కార్యాలయం నుంచి ఇందిరా సర్కిల్ వరకూ లాంతర్లతో గురువారం రాత్రి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. భవిష్యత్తులో విద్యుత్ బిల్లులు చెల్లించే పరిస్థితి లేదని, అందుకే లాంతర్లు కొనుక్కోవాలని సూచించారు. వైసిపి అనుసరించిన విధానంలోనే కూటమి ప్రభుత్వం నడుస్తోందని, అందుకే కేవలం 5 నెలల్లో రూ.17 వేల కోట్లు సర్దుబాటు ఛార్జీల పేరుతో ప్రజలపై భారం వేసిందన్నారు. తెలంగాణలో యూనిట్‌కు రూ.4.80 వసూలు చేస్తుంటే రాష్ట్రంలో రూ.6 వసూలు చేస్తున్నట్లు చెప్పారు. మాజీ సిఎం జగన్ తప్పు చేస్తే ఆ భారాన్ని ప్రజలపై ఎందుకు వేస్తున్నారని ప్రశ్నించారు. ఈ అంశంపై విచారణ చేపట్టి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తామని చెప్పి, 40 శాతం పెంచినట్లు తెలిపారు. ఈ ర్యాలీలో

- మిగతా 2లో..



# ఏపీలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు

- మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

**తాడేపల్లి-సూర్య వాస్తవం**

ఆంధ్రప్రదేశ్ లో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులను చూస్తే.. బహుశా స్వాతంత్ర వచ్చిన తర్వాత ఎక్కడా చూసి ఉండరని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. గురువారం తాడేపల్లిలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 'ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న పరిస్థితుల మధ్య రాష్ట్రం అతలాకుతలం అవుతోంది. ప్రస్తుతం రాష్ట్రంలో చీకటి రోజులు నడుస్తున్నాయి. ఎన్నికలప్పుడు ఏం చెప్పారు? ఇప్పుడు ఏం చేస్తున్నారు?. ప్రశ్నించే స్వరం ఉండకూడదని.. అణగదొక్కే చర్యలు కనిపిస్తున్నాయి. సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ అన్నారు. అన్ని వర్గాలను మోసం చేశారు. మూడు విడతలుగా ఇవ్వాల్సిన విద్యాదీవెన ఇప్పటివరకూ ఇవ్వలేదు. ఆరోగ్యశ్రీ అటకెక్కింది. ఆర్‌బీకేలను నిర్వీర్యం చేశారు. ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్‌ను గాలికి వదిలేశారు. ఇలా అన్ని రకాలుగా ప్రభుత్వం ఫెయిల య్యింది. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ దారుణంగా ఉంది. మహిళలపై అఘాయిత్యాలు, అత్యాచారాలు పెరిగిపోయాయి. ఐదు నెలల్లో మహిళలు, పిల్లలపై 91 ఘటనలు చోటు చేసుకున్నాయి. వీటిల్లో ఏడుగురు బాధితులు చనిపోయారు. తెలుగు దేశం పార్టీ కార్యకర్తలే దగ్గరుండి ఈ పనులు చేస్తున్నారు. ప్రభుత్వం స్పందించి నేరాల్ని

సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి

# సర్పంచులకు సముచిత స్థానం

(మొదటి పేజీ తరువాయి)

సంస్థల ప్రజాప్రతినిధులకు వేతనాలు పెంచే అంశం ప్రభుత్వ పరిశీలనలో ఉందన్నారు. సర్పంచుల సహకారం ఉంటేనే పల్లెల్లో అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. గ్రామ వలంటీర్లకు మేలు చేయాలనే ఆలోచనతో ప్రభుత్వం ఉందని, వీరి నియామకం కోసం ఇచ్చిన ఉత్తర్వుల్లోని అంశాలు, సాంకేతిక సమస్యల వల్ల వీరి జీతాలు పెంచేందుకు అవరోధం ఏర్పడుతోందన్నారు. వలంటీర్లు ఉద్యోగంలో ఉన్నట్లు రికార్డులు ఉంటే ఏదో ఒక నిర్ణయం తీసుకోవచ్చని, అసలు వ్యవస్థలోనే వాళ్లు లేరని, దీంతో అనేక రకాల సాంకేతిక సమస్యలు ఎదురవుతున్నట్లు చెప్పారు. ప్రతి ఇంటికీ 24 గంటలు తాగునీటిని సరఫరా చేయాలనే లక్ష్యంతో జల్‌జీవన్ మిషన్‌ను కేంద్రం అమలు చేస్తోందని, పైపులైన్ డిజైన్లు, సాంకేతికత వినియోగంలో లోపాల కారణంగా అనేక సమస్యలు ఏర్పడుతున్నట్లు చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లోని తాగునీటి వనరులను రక్షించే అంశంపై సర్పంచులు దృష్టి సారించాలన్నారు. సీనరేజ్ విషయంలో స్థానిక సంస్థలకు రావాల్సిన వాటా ఇచ్చేందుకు తగిన కృషి చేస్తామని చెప్పారు. ఉపాధి పథకంలో సోషల్ ఆడిట్‌పై ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. పల్లె పండగలో భాగంగా చేపట్టిన పనులను జనవరి నాటికి పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. పంచాయతీల్లో సమస్యలపై ప్రతినెలా ఒక పర్యాయం సమావేశమవుదామని చెప్పారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ పి హరిప్రసాద్, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధిశాఖ డైరెక్టర్ కృష్ణతేజ, మాజీ ఎమ్మెల్సీ, పంచాయతీరాజ్ ఛాంబర్ గౌరవాధ్యక్షులు వైవిబి రాజేంద్రప్రసాద్, సర్పంచుల సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు

(మొదటి పేజీ తరువాయి)

అరికట్టకుండా వాటిని ప్రోత్సహిస్తోంది. తెనాలిలో ఓ అమ్మాయిపై దాడి చేసి చంపారు. నిందితుడు టీడీపీకి చెందిన వ్యక్తే. బద్వేల్ ఘటన.. అత్యంత దారుణం. పెట్రోల్ పోసి బాలికను చంపారు. చంద్రబాబు బావమరిది బాలకృష్ణ నియోజకవర్గం హిందూపురంలో ఘటన జరిగింది. అత్తాకోడలపై అత్యాచారం చేశారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నియోజకవర్గం పిఠాపురంలో ఓ ఘటన జరిగింది. ప్రతీచోటా ఇలాంటి ఘోరమైన ఘటనలు జరుగుతున్నాయి' అని వైఎస్ జగన్ ఆవేదన వ్యక్తం చేశారు.

# అంధకారంలో ప్రజలు

(మొదటి పేజీ తరువాయి)

ఎఐసిసి సంయుక్త కార్యదర్శి పలక్ వర్మ, పిసిసి నాయకులు నరహరిశెట్టి నరసింహారావు తదితరలు పాల్గొన్నారు.

**వారి అంతు చూడాల్సిందే..**

అరాచక పోస్టులు పెట్టే వారు ఏ పార్టీలో ఉన్నా అంతుచూడాల్సిన అవసరం ఉందని పిసిసి చీఫ్ షర్మిల విజ్ఞప్తి చేశారు. సమాజానికి మంచి చేసేదే సోషల్ మీడియా అని, అలాంటి వ్యవస్థను కొంత మంది సైకోలు, సైకో పార్టీలు భ్రష్టు పట్టించాయని 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. మానవ సంబంధాలు, రక్త సంబంధాలు మరిచి మృగాల లెక్క మారారన్నారు. రాష్ట్రంలో ప్రశ్నించే మహిళలపై అసభ్యకరంగా పోస్టులతో, వికృత చేష్టలతో రాక్షస ఆనందం పొందారని ఆవేదన వ్యక్తం చేశారు. సోషల్ సైకోలకు తాను ఒక బాధితురాలినని చెప్పారు. తనను వైఎస్ఆర్‌కే పుట్టలేదన్నారని, తన ఇంటి పేరు మార్చి పోస్టులు పెట్టినట్లు పేర్కొన్నారు. తనపై అసభ్యకర పోస్టులు పెట్టిన వర్రా రవీందర్ రెడ్డి చర్యలకు వ్యతిరేకంగా కేసు పెట్టినట్లు చెప్పారు. అటువంటి సైకో అరెస్టును స్వాగతిస్తున్నట్లు తెలిపారు. మరోసారి సోషల్ మీడియాలో వ్యక్తిత్వ హననానికి పాల్పడాలంటే భయపడేలా అనునిత్యం చర్యలు కొనసాగాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## దేశానికే తలమానికంగా
# ఏపీ విద్యా విధానం

(మొదటి పేజీ తరువాయి)

పిలుపు మేరకు వికసిత్ భారత్ స్ఫూర్తితో ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి చేసేందుకు వికసిత్ ఆంధ్రప్రదేశ్ 2047 వైపు అడుగులు వేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో ఉద్యోగాల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని చెప్పారు. దీనిలో భాగంగానే అనేక కంపెనీలను రాష్ట్రానికి తీసుకువస్తున్నట్లు తెలిపారు. వీఐటీ వ్యవస్థాపకుడు డాక్టర్ జి.విశ్వనాథన్ మాట్లాడుతూ భారతదేశంలో ఉన్నత విద్యలో స్థూల నమోదు నిష్పత్తి పెరగాల్సిన అవసరం ఉందన్నారు.

## జమ్ముకాశ్మీర్ అసెంబ్లీలో
# అరుపులు.. కేకలు

(మొదటి పేజీ తరువాయి)

సభ్యుల చర్యను నేను నిశితంగా పరిశీలిస్తున్నాను. నేను చేయకూడదని అనుకున్న పనిని నాతో చేయించే పరిస్థితిని కల్పించవద్దు' అని ఆయన సున్నితంగా హెచ్చరించారు. ప్రతిపక్ష నేత శర్మ మాత్రం తన పట్టు వీడలేదు. 'ప్రత్యేక హోదాపై నేషనల్ కాన్ఫరెన్స్ డ్రామాకు తెర పడాలని నేను కోరుకుంటున్నాను' అని చెప్పారు. దీనిపై అధికార పక్ష సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ నిరసనలు కొనసాగించారు. గందరగోళం కొనసాగడంతో దాదాపు సభ్యులందరూ లేచి నిలబడ్డారు. ఈ దశలో బిజెపి సభ్యులను బయటికి పంపాలని స్పీకర్ మార్షల్స్‌ను ఆదేశించారు. 'వారు అందుకు అర్హులు. బయటకు గెంటేయండి' అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. బిజెపికి చెందిన మహిళా ఎమ్మెల్యేను బయటికి పంపేందుకు మహిళా మార్షల్స్‌ను రప్పించారు.

# మహిళలపై పోస్టులు పెడితే వదలం

**- హోంమంత్రి వంగలపూడి అనిత**



**అమరావతి-సూర్య వాస్తవం:** రాష్ట్ర ప్రజలు కూటమి ప్రభుత్వంపై ఎంతో నమ్మకం పెట్టుకున్నారని, వారి నమ్మకం వమ్ముకాకుండా పలుపాలసీలు తీసుకురావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ నిర్ణయించారు. గురువారం సచివాలయంలో మధ్యాహ్నం ఒక గంటపాటు పలు అంశాలపై ఇరువురు నేతలు చర్చించారు. మధ్యాహ్నం ఇద్దరు కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా పవన్‌కల్యాణ్ పలు సూచనలు చేయగా, సీఎం ఆసక్తిగా విన్నారు. ఇటీవలి సోషల్ మీడియా అశ్లీల పోస్టుల వ్యవహారం మరోసారి వారి మధ్య చర్చకు వచ్చినట్లు సమాచారం. దీనిపై ఏం చేయదలుచుకున్నారని పవన్ అడగగా, ఎలా చేస్తే సోషల్ మీడియాలో ఆగడాలను అరికట్టగలమో సూచనలు చేయాలని సీఎం కోరారు. రాష్ట్రంలో కొత్తగా కొన్ని పాలసీలను తీసుకురావాలని, కొత్త టెక్నాలజీలను అందుబాటులోకి తీసుకురావాల్సిన అవసరముందని, ఎలాంటి పాలసీలు తీసుకురావాలన్న విషయంపై మీరు కూడా ఆలోచించండంటూ పవన్‌కు సూచించారు. నామినేటెడ్ పోస్టుల విషయంపై కూడా కొంతసేపు ఇద్దరి మధ్య సంభాషణ సాగింది. నామినేటెడ్ పోస్టులను త్వరలో భర్తీ చేయనున్న నేపథ్యంలో... వాటిలో ఏ పోస్టులు కావాలో చెప్పాలని, ఎవరికి ఇవ్వాలో పేర్లు కూడా సూచించాలని సీఎం ....పవన్‌తో అన్నట్లు సమాచారం. దీనిపై పార్టీ నేతలతో చర్చించి జాబితా ఇస్తామని పవన్ తెలిపినట్లు తెలిసింది.

# ఆధ్యాత్మిక నగరం అభివృద్ధికి పనిచేద్దాం

**- ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, మేయర్ శిరీష**





**తిరుపతి-సూర్య వాస్తవం:** ఆధ్యాత్మిక క్షేత్రమైన తిరుపతి నగర అభివృద్ధికి రాజకీయ నాయకులు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు కార్పొరేటర్లు, అధికారులకు పిలుపునిచ్చారు. తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కౌన్సిల్ సమావేశం గురువారం ఎస్వీ యూనివర్సిటీ సెనేట్ హాల్ నందు మేయర్ డాక్టర్ శిరీష అధ్యక్షతన కమిషనర్ ఎన్.మౌర్య అజెండాను ప్రవేశ పెట్టారు. కౌన్సిల్ సమావేశానికి ప్రత్యేక ఆహ్వానితులుగా తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, ఎం.ఎల్.సి. సిపాయి సుబ్రమణ్యం హాజరయ్యారు. వీరితో పాటు డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, అధికారులు కౌన్సిల్ సమావేశంలో అజెండా అంశాలపై చర్చించి అభివృద్ధి పనులకు ఆమోదించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆధ్యాత్మిక క్షేత్రమైన మనం నివాసం ఉంటున్నామని ఇది మనకెంతో అదృష్టం అన్నారు. రాజకీయాలను వదిలి అందరం కలిసికట్టుగా కూర్చుని చర్చించుకుని నగర అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఆర్థిక వనరులను సమకూర్చుకోవాలని అన్నారు. ప్రస్తుతం ఉన్న నిధులను అవసరాలను బట్టి కార్పొరేటర్లతో అధికారులు చర్చించి ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులకు వినియోగించుకోవాలన్నారు. నగరపాలక సంస్థలు కార్పొరేటర్లు కూర్చునేందుకు హాలు ఏర్పాటు చేయాలని కమిషనర్ కు తెలిపామని అన్నారు. నగరంలో ఉన్న పార్కుల అభివృద్ధికి మొదటి ప్రాధాన్యత ఇచ్చి మరుగుదొడ్లు, నీటి సౌకర్యం కల్పించి, వాకింగ్ టాక్ మరమ్మతులు చేయాలని అన్నారు. టి.డి.ఆర్. బాండ్ల కొరకు పెద్ద సంఖ్యలో బాదితులు వస్తున్నారని, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరిస్తామని అన్నారు. నగరంలో రోడ్లకు పాట్చ్ వర్కులు, రోడ్లపై నీరు నిలవకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. కార్పొరేటర్లు శ్రీవారి దర్శన ఏర్పాట్ల కొరకు బోర్డులో చర్చించి మంచి నిర్ణయం తీసుకునేలా చూస్తానని తెలిపారు. మేయర్ డాక్టర్ శిరీష మాట్లాడుతూ తిరుపతి అభివృద్ధి మన అజెండాగా అందరూ ముందుకుసాగాలని అన్నారు. మంచి నిర్ణయాలకు మన కౌన్సిల్ వేదిక కావాలని, లేని పోని చర్చలు వద్దు అన్నారు. మనం చేసే అభివృద్ధి ముందు తరాలకు ఆదర్శంగా ఉండాలని అన్నారు. కమిషనర్ ఎన్.మౌర్య మాట్లాడుతూ నగరంలోని అన్ని వార్డుల్లో అభివృద్ధి పనులు జరిగేలా నిధులు కేటాయించడం జరిగిందని అన్నారు. అన్ని విభాగాల అధికారులు ఆయా వార్డుల్లో కార్పొరేటర్లకు, ప్రజలకు అందుబాటులో ఉంటారని అభివృద్ధి పనులకు తాము ఎప్పుడు బాసటగా నిలుస్తామన్నారు. ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం మాట్లాడుతూ తిరుపతికి ప్రపంచంలోనే మంచి గుర్తింపు ఉందన్నారు. తిరుపతిలో జరిగే అభివృద్ధి అందరికీ ఆదర్శం కావాలన్నారు. నగరంలో కూరగాయల మార్కెట్ వెళ్తే ఎక్కడపడితే అక్కడ షాప్ లు పెట్టడంతో అపరిశుభ్రంగా ఉందని సరి చేయాలన్నారు. హెూటల్స్ లో ఆహార పదార్థాలు సరిగా ఉండడం లేదని, అధికారులతో కూడిన టాస్క్‌ఫోర్స్ బృందం ఏర్పాటు చేయాలన్నారు. ఈ టాస్క్ ఫోర్స్ బృందం ఎప్పటికప్పుడు నగరంలో తిరుగుతూ హెూటల్స్ ని తనిఖీ చేస్తే ప్రజలకు మంచి ఆహారం ఉంటుందన్నారు. డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ మాట్లాడుతూ టౌన్ క్లబ్ వారి వద్ద నుండి తీసుకున్న స్థలమునకు టిడీఆర్ బాండు వెంటనే ఇవ్వాలని అన్నారు, ఎం.పి., ఎమ్మెల్యే లు చొరవ చూపి నగర అభివృద్ధికి నిధులు తెప్పించాలని కోరారు. పలువురు కార్పొరేటర్లు తమ వార్డుల్లో సమస్యలు పరిష్కరించాలని, వార్డుల నవివృద్ధికి మరిన్ని నిధులు వెచ్చించాలని కోరారు.

# అంతరాయం లేని విద్యుత్తు సరఫరా లక్ష్యంగా ప్రభుత్వం

**- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు - తూకీవాకం 132/33 కేవీ సబ్ స్టేషన్ ఏర్పాటు - జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్**



**తిరుపతి-సూర్య వాస్తవం:** గృహ, యాత్రికుల, వాణిజ్య, పరిశ్రమల వినియోగదారుల నుండి నానాటికీ పెరుగుతున్న డిమాండ్ మేరకు మెరుగైన నాణ్యమైన అంతరాయం లేని విద్యుత్ సరఫరా చేయుట కొరకు నేడు ప్రభుత్వం ట్రాన్స్కో కు సంబంధించిన పలు సబ్ స్టేషన్లు ప్రారంభించుకోవడం, శంఖు స్థాపన శిలా ఫలక ఆవిష్కరణలు వర్చువల్ విధానంలో చేపట్టడం ఎంతో సంతోషంగా ఉందని, ప్రజలకు మెరుగైన సేవలు అందించుటకు కట్టుబడి ఉన్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. గురువారం ఉదయం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు గుంటూరు జిల్లా తాళ్లయ్యపాలెం సిఆర్డిఏ పరిధిలో 400/220 కెవి జిఐఎస్ సబ్ స్టేషన్ ను సంబంధిత మంత్రులు, కార్యదర్శి తదితర ఉన్నతాధికారులతో కలిసి నేటి గురువారం ప్రారంభించి, పలు జిల్లాలకు సంబంధించిన కొత్త సబ్ స్టేషన్లకు శంఖు స్థాపన, ప్రాంభోత్సవాలు వర్చువల్ విధానంలో నిర్వహించగా తిరుపతి జిల్లా నుండి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ సిఎండి ఏపీఎస్పీడిసీఎల్ తిరుపతి సంతోష్ రావు, ట్రాన్స్ కో -ఎస్ఈ కరుణాకర్ ఎస్ ఈ ఏపీఎస్పీడిసీఎల్ సురేంద్ర నాయుడు తదితర అధికారులు ప్రజా ప్రతినిధులతో కలిసి పాల్గొన్నారు.

తిరుపతి జిల్లాలో తూకివాకం 132/33 కేవీ సబ్ స్టేషన్ కు చెందిన రూ. 76.89 కోట్ల నిర్మాణ పనులకు చెందిన శంఖుస్థాపన శిలా ఫలక ఆవిష్కరణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్చువల్ విధానంలో చేయగా జిల్లా కలెక్టరేట్ నందు కలెక్టర్ సంబంధిత అధికారులతో కలిసి శంఖు స్థాపన శిలా ఫలకం ఆవిష్కరణలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ ట్రాన్స్ కో కు చెందిన పలు శంఖు స్థాపనలు, ప్రారంభోత్సవాలను గుంటూరు జిల్లా తాళ్లయ్యపాలెం సిఆర్డిఏ పరిధిలో 400/220 కెవి జిఐఎస్ సబ్ స్టేషన్ ను ప్రారంభించుకుని నేడు వర్చువల్ విధానంలో చేపట్టడం ఎంతో సంతోషంగా ఉందని పేర్కొన్నారు. సదరు శంఖు స్థాపన చేసిన సబ్ స్టేషన్ ల నిర్మాణం ఒక సంవత్సరం నాటికి పూర్తి చేయాలని అన్నారు. గృహ, యాత్రికుల, వ్యవసాయ రంగ, వాణిజ్య, పరిశ్రమల తదితర వినియోగదారుల నుండి నానాటికీ పెరుగుతున్న డిమాండ్ మేరకు మెరుగైన, నాణ్యమైన అంతరాయం లేని విద్యుత్ సరఫరా లక్ష్యంగా ప్రభుత్వం పలు చర్యలు చేపడుతోందని, ఆ దిశలో నేడు ఈ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని తెలిపారు. గతంలో 2004 లో మిగులు కరెంట్ ఉండేలా ప్రభుత్వ పనితీరు ఉందని అన్నారు. దేవుడు ఇచ్చిన వరం ఎండ ద్వారా సోలార్ పవర్ ద్వారా విద్యుత్ ఉత్పత్తి, విండ్ పవర్ ద్వారా పవన విద్యుత్ ఉత్పాదనకు చర్యలు చేపట్టి విద్యుత్ ఉత్పాదన లో వినూత్న మార్పులు తీసుకొచ్చామని అన్నారు. గత ప్రభుత్వంలో రాష్ట్రంలో విధ్వంసం జరిగిందనీ, కోట్ల రూపాయల బకాయిలు పెట్టారన్నారు. రాష్ట్రంలో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను సమ పాళ్లలో అమలు చేస్తున్నామని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న 132 కెవి రేణిగుంట సబ్ స్టేషన్ నుండి చంద్రగిరి డిసి లైన్ సామర్థ్యం పెంపుదల, ప్రస్తుతం ఉన్న 132 కెవి రాచగన్నేరి నుండి చంద్రగిరి ఎస్.సి లైన్ వరకు ఉన్న కేబుల్ లైనింగ్ సాంకేతిక పనులు చేపట్టడం జరుగుతున్నదని అన్నారు. ఈ ప్రాజెక్టు అమలు ద్వారా తిరుపతి అర్బన్, తిరుపతి రూరల్ మరియు రేణిగుంట మండలాలు, సుమారుగా 50వేల మంది వినియోగదారులు లబ్ధి పొందనున్నారు అని తెలిపారు. తద్వారా ప్రధానంగా తిరుపతి ప్రాంతంలో వేగంగా విస్తరిస్తున్న గృహ, వ్యవసాయ, తీర్థయాత్ర, వాణిజ్య మరియు పారిశ్రామిక రంగాలకు నాణ్యమైన విశ్వసనీయమైన అంతరాయం లేని విద్యుత్ సరఫరా అందుతుందని, వోల్టేజ్ హెచ్చుతగ్గుల సమస్య పరిష్కారం అవుతుందని తెలిపారు. అంతే కాకుండా విద్యుత్ ప్రసార నష్టములు, అంతరాయాలు తగ్గుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో తూకివాకం జడ్పిటిసి సుబ్రహ్మణ్యం రెడ్డి, సర్పంచ్ శివ, ట్రాన్స్కో ఈఈలు శ్రీనివాస్, సురేంద్ర నాయుడు, డీఈ లు, ఎడిఈ లు తదితర ఏపీ ట్రాన్స్ కో, ఏపీ ఎస్పీడిసిఎల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

Truth of News
సూర్య వాస్తవం
http://www.suryavastavam.in

## సంపాదకీయం

# హిందువులపై దాడులు ఎందుకు..!


మొన్న బంగ్లాదేశ్ ఈరోజు కెనడా.. రేపు ఇంకెక్కడా..? ఎందుకు హిందువులపై దాడులు జరుగుతున్నాయి..? దౌత్యపరంగా భారత్ కెనడాల మధ్య కొనసాగుతున్న విభేదాల మధ్యలో తాజాగా హిందువులు టార్గెట్ అవ్వడం విస్మయానికి గురిచేసింది. కెనడాలో దివాలీ పూజల కోసం వెళుతున్న హిందువులపై కెనడాలోని ఖలిస్తాన్ మద్దతుదారులు దాడులకు దిగారు. కెనడా పోలీసులు సైతం హిందువులపై దాడి చేశారు. ఈ దాడిని నిరసించే సమయంలోనూ కెనడా పోలీసులు రెచ్చిపోయారు. ఖలిస్తాన్ తీవ్రవాది నిజ్జర్ హత్యతో భారత్, కెనడా మధ్య దౌత్య వివాదాలు రాజుకున్నాయ్. అప్పటి నుండీ కెనడాలోని హిందువులపై, హిందూ దేవాలయాలపై దాడులు పెరిగాయి. వీటితో పాటు ఇరు దేశాల మధ్య దూరం కూడా పెరుగుతూ వచ్చింది. అయినప్పటికీ, కెనడా ప్రధాని మాత్రం తమ దేశంలోని సిక్కు తీవ్రవాదాన్ని సమర్థిస్తూనే ఉన్నారు. ట్రూడో మెతక వైఖరి వల్ల కెనడాలో మూడవ అతిపెద్ద మతంగా ఉన్న హిందూ మత ఉనికికే ప్రమాదం ఏర్పడే పరిస్థితి వస్తోందని హిందూ వాదులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఉద్రిక్తతలు తగ్గెదెప్పుడా అని కెనడాలోని హిందువులు ఎదురుచూస్తున్నారు.ఏ దేశమైనా మరో దేశ అంతర్గత వ్యవహారాల్లో తలదూర్చాలంటే ఒక అంతర్జాతీయ కారణం ఉండాలి. లేదంటే, అది తమ దేశంపై ఏదైనా ప్రభావం చూపుతుండాలి. అదీకాదూ అంటే, మానవహక్కుల ఉల్లంఘన వంటి వ్యవహారాల్లో సలహాలు, సూచనలు ఇవ్వొచ్చే. అలాకాదని, కేవలం తన రాజకీయ లాభాల కోసం భారతదేశంపై బురద చల్లాలనుకుంటున్నారు కెనడా ప్రధానమంత్రి జస్టిన్ ట్రూడో. భారత ప్రభుత్వంపై ఆరోపణలు చేయడమే పనిగా పెట్టుకున్నారు. కెనడా గడ్డపై జరుగుతున్న తీవ్రమైన నేరపూరిత చర్యల్లో భారత్‌కు ప్రత్యక్ష ప్రమేయం ఉందని ఆరోపించినప్పటి నుండీ తన మాటల్లో నిజముందని చెప్పడానికి శతవిధాలా ప్రయత్నిస్తున్నారు.తాము చేసిన ఆరోపణలకు సంబంధించి ఎలాంటి సాక్ష్యాలను చూపించలేదు సరికదా.. ఇటీవల చేసిన కొత్త వాదనలో.. కెనడాలో ఖలిస్థాన్ అనుకూల అంశాలను లక్ష్యంగా చేసుకోవడానికి, లారెన్స్ బిష్ణోయ్ ముఠాతో కలిసి భారత్ ఏజెంట్లు పనిచేస్తున్నారని కెనడా అధికారులు ఆరోపించారు. అక్టోబర్ 14 అర్థరాత్రి ప్రెస్‌తో మాట్లాడిన రాయల్ కెనడియన్ మౌంటెడ్ పోలీస్ అధికారులు భారత్‌ను నిందిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. నిజ్జర్ హత్యలో అనుమానితుల జాబితాలో కెనడాలోని భారత్ హైకమిషనర్ సంజయ్ వర్మ, ఇతర దౌత్యవేత్తల పేర్లను చేర్చారు.సిక్కు వేర్పాటు వాదులైన ఖలిస్థానీ తీవ్రవాదులు చేసే వ్యవస్థీకృత నేరాలతో సంబంధాలున్న వ్యక్తులకు కెనడా రక్షణ కల్పించడపై భారత్ దశాబ్దాలుగా ఆందోళన వ్యక్తం చేస్తోంది. ఈ క్రమంలోనే, ఈ ఏడాది మేలో భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్.. నిజ్జర్ హత్యతో సంబంధం ఉన్న ముగ్గురు భారతీయులను అరెస్టు చేసిన తర్వాత కెనడా ఇమ్మిగ్రేషన్ విధానాన్ని విమర్శించారు. పంజాబ్ నుండి వ్యవస్థీకృత నేరాలతో లింక్‌లు ఉన్న చాలా మంది ఖలిస్థానీ తీవ్రవాదులను కెనడా స్వాగతిస్తుందనీ ఆరోపించారు. వీళ్లు భారతదేశంలో వాంటెడ్ క్రిమినల్స్ అనీ.. మీరు వారికి వీసాలు ఇచ్చారని కెనడా ప్రభుత్వాన్ని విమర్శించారు.

ఇక, అక్టోబర్ 14న భారత హైకమిషనర్‌పై కెనడా అధికారులు ఆరోపణలు చేసిన తర్వాత, భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ ఘాటైన ప్రకటనను విడుదల చేసింది. కెనడా ప్రధాని ట్రూడో ఓటు బ్యాంక్ రాజకీయాలు చేస్తున్నట్లు పేర్కొంది. దీనికి నిరసనగా, ఆరుగురు కెనడియన్ దౌత్యవేత్తలను బహిష్కరించాలని భారత ప్రభుత్వం నిర్ణయించింది. అలాగే, కెనడాలోని తమ హైకమిషనర్ సంజయ్ వర్మతో పాటు, మరికొందరు దౌత్యవేత్తలను కాల్ బ్యాక్ చేస్తున్నట్లు భారత్ ప్రకటించింది. అయితే, భారత్ ఈ ప్రకటన చేసిన కొన్ని గంటల తర్వాత కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో స్పందించారు. ఆరుగురు భారత దౌత్యవేత్తలను తామే బహిష్కరించామని ఆయన చెప్పారు. నిజ్జర్ హత్య కేసులో భారత ప్రభుత్వం సహకరించకపోవడమే ఇందుకు కారణమని ట్రూడో అన్నారు.కెనడాలో ఉన్న సిక్కు దయాస్పోరాలో ఖలిస్థాన్ ఉద్యమానికి మద్దతు ఉందనేది బహిరంగ రహస్యం. టెర్రర్ గ్రూపులకు మద్దతు ఇచ్చే కనీసం తొమ్మిది వేర్పాటువాద సంస్థలకు కెనడాలో స్థావరాలున్నట్లు సమాచారం ఉంది. వీటిపైన అనేకసార్లు బహిష్కరణ వేటుకూడా వేశారు. అయినప్పటికీ, కెనాడా దీనిపై చర్యలు తీసుకోలేదు. ప్రముఖ పంజాబీ గాయకుడు సిద్ధూ మూసేవాలా హత్యతో సహా ఘోరమైన నేరాలకు పాల్పడిన ఖలిస్థాన్ తీవ్రవాదులపైన ఎటువంటి చర్యలు తీసుకోలేదని న్యూఢిల్లీలోని అధికారులు ఇటీవల వెల్లడించారు. వరల్డ్ సిక్ ఆర్గనైజేషన్–డబ్ల్యూఎస్ఓ, ఖలిస్తాన్ టైగర్ ఫోర్స్ (కెటిఎఫ్), సిక్స్ ఫర్ జస్టిస్ (ఎస్ఎఫ్‌జె), బబ్బర్ ఖల్సా ఇంటర్నేషనల్ (బికెఐ) వంటి ఖలిస్తాన్ అనుకూల సంస్థలు కెనడియన్ నేలపైన పాకిస్తాన్ ఆదేశానుసారం పని చేస్తున్నాయని భారత్ ఆరోపిస్తూనే ఉంది. అయినప్పటికీ, కెనడాలో యదేచ్ఛగా తీవ్రవాద కార్యకలాపాలు నడుస్తూనే ఉన్నాయ్.ఖలిస్థాన్ వాంటెడ్ టెర్రరిస్టులు, గ్యాంగ్‌స్టర్ల బహిష్కరణ అంశాన్ని, గతంలో కెనడా, భారత్‌ల మధ్య జరిగిన అనేక దౌత్య, భద్రతా చర్చల్లో భారత అధికారులు ప్రస్తావించారు. కానీ, కెనడా అధికారులు ఈ సమస్యను పట్టించుకోక పోగా? ఉగ్రవాద వ్యవహారల్లో మద్దతు ఇస్తూ వస్తున్నారు. దీనికి ఆధారాలు కూడా లేకపోలేదు. కెనడాలో ఖలిస్థాన్ ఉద్యమానికి సపోర్ట్‌గా అనేక పత్రాలు వ్యాప్తిలో ఉన్నాయి. ఖలిస్థాన్ మద్దతులో నడిచే ర్యాలీలు, సభలు యధేచ్ఛగా నడుస్తున్నాయి. కెనడాలోని హిందూ దేవాలయాలే లక్ష్యంగా హిందూ, భారత వ్యతిరేక పోస్టర్లు, గ్రాఫిటీ ప్రచారాలు తరుచుగా దర్శనిమిస్తాయి.

ఆగస్ట్ 2024లో, ఖలిస్తాన్ అనుకూల బృందం భారత స్వాతంత్ర్య దినోత్సవ పరేడ్ కోసం ఏర్పాటు చేసిన ఒక వేదిక వద్దకు వచ్చి, "కెనడియన్ హిందువులు భారతదేశానికి తిరిగి వెళ్లండి" అని అరిచారు. ఈ సంఘటనకు ముందు, వేర్పాటువాద గ్రూపు అయిన సిక్స్ ఫర్ జస్టిస్ సంస్థ? ఖలిస్తానీ సిక్కులు–కెనడియన్ హిందువుల మధ్య "ముఖాముఖి" కోసం పిలుపునిస్తూ ఫ్లైయర్‌లను ప్రసారం చేసింది. వాటన్నింటినీ కెనడా ప్రభుత్వం ఎప్పుడూ నిరోధించడానికి ప్రయత్నించలేదు. అలాగే, భారతీయ హిందువులపై జరిగి దాడులను కూడా ఆపలేదు.బంగ్లాదేశ్‌లో కూడా ఇటీవల హిందువులపై దాడులకు సంబంధించిన ఆందోళనలు పెరిగాయి. దీనిపై, అక్కడి తాత్కాలిక ప్రభుత్వ చీఫ్, నోబుల్ గ్రహీత మహ్మద్ యూనస్ స్పందిస్తూ? అలాంటి సంఘటనలు పెద్దగా జరగట్లేదన్నట్లే చెప్పారు. కెనడా ప్రధాని ట్రూడో మాదిరి యూనస్ కూడా బంగ్లాదేశ్‌లో హిందువులకు రక్షణ కల్పిస్తామంటూ హామీలిచ్చారు. ఇటు బంగ్లాదేశ్‌లో, అటు కెనడాలో హిందువులపై దాడులను చూస్తుంటే భవిష్యత్తు ఆందోళనకరంగా కనిపిస్తుంది. భారతదేశంపై ఉన్న ద్వేషాన్ని చూపించడానికి వాళ్ల దేశంలో పౌరులుగా ఉన్న హిందువులను హింసించడం అన్నది పౌర హక్కులకు భగం కలిగించడం మాత్రమే కాదు, ఇది మానవ హక్కులను కూడా కాలరాయడమే అవుతుంది. అంతకుమించి, రాజకీయ లబ్ధి కోసం తమ దేశ గౌరవాన్ని తగలబెట్టి, చలికాచుకోవడమే అవుతుంది.

## పిఠాపురంలో పవన్
# ఇల్లు, ఆఫీసు పనులు ప్రారంభం

**కాకినాడ-సూర్య వాస్తవం**



ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. తన సొంత నియోజకవర్గం పిఠాపురంలో 12 ఎకరాల భూమి కొనుగోలు చేశారు. ఈ భూమి రిజిస్ట్రేషన్ ను పవన్ తరపున పౌరసరఫరాల కార్పొరేషన్ తోట సుధీర్ మంగళవారం పూర్తి చేశారు. ఈ స్థలంలో త్వరలోనే ఇల్లు, క్యాంపు కార్యాలయం నిర్మించనున్నట్లు జనసేన వర్గాలు తెలిపారు. ఎన్నికల సమయంలో..పిఠాపురంలో ఇల్లు కట్టుకుంటానని పవన్ అన్నారు. ఈ మాట మేరకు జులైలో పిఠాపురం నియోజకవర్గంలోని భోగాపురం, ఇల్లింద్రాడ రెవెన్యూ పరిధిలో గతంలో 1.44, 2.08 ఎకరాల స్థలం కొన్నారు. తాజాగా ఈ ప్రాంతంలోనే మరో 12 ఎకరాలు కొనుగోలు చేశారు.ఇల్లింద్రాడ రెవెన్యూ గ్రామంలో సర్వే నెంబర్లు 13, 28, 29 పరిధిలో 12 ఎకరాలను పవన్ కల్యాణ్ కొనుగోలు చేశారు. ఇటీవల పిఠాపురంలో పర్యటించిన పవన్... పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. పిఠాపురం నియోజకవర్గం అభివృద్ధి కోసం పాడా (పిఠాపురం ఏరియా డెవలప్‌మెంట్ ఏజెన్సీ)ను ఏర్పాటు చేస్తామని పవన్ ప్రకటించారు. తాజాగా పిఠాపురంలో అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఏర్పాటుకు కేబినెట్ అమోదం తెలిపింది.డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పిఠాపురం అభివృద్ధిపై దృష్టి పెట్టారు. సోమవారం పిఠాపురం నియోజకవర్గంలో పర్యటించిన ఆయన.. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం దివ్యాంగులకు ఉపకరణాలు, మూడు చక్రాల సైకిళ్లు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ, పిఠాపురం ప్రాంతం సమగ్రాభివృద్ధి కోసం 'పిఠాపురం ఏరియా డెవలప్మెంట్ అథారిటీ (పాడా)' ఏర్పాటు చేస్తామన్నారు. ఈ స్థలంలో తన నివాస గృహంతో పాటు, పార్టీ కార్యాలయాన్ని నిర్మించుకోవాలన్నది పవన్ ఆకాంక్షగా అభిమానులు చెబుతున్నారు. ఇప్పటికే మేము పిఠాపురం ఎమ్మెల్యే గారి తాలూకా అంటూ క్యాప్షన్ క్రియేట్ చేసిన పిఠాపురం వాసులు, పవన్ తన మకాం అక్కడికే మారిస్తే, మా నియోజకవర్గానికి తిరుగు లేదు.. ఎదురులేదంటూ తమ అభిమానాన్ని చాటుకుంటున్నారు.ఇటీవల ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు నియోజకవర్గంలో పవన్ శంఖుస్థాపన చేశారు. అంతేకాదు ప్రతి పాఠశాల, వైద్యశాల ఒకటి కాదు రెండు కాదు ఏ సమస్య తన దృష్టికి వచ్చినా స్వంత నిధులను కూడా వెచ్చిస్తున్నారట పవన్. అందుకేనేమో రావయ్యా.. రావయ్యా.. పవన్ అంటూ వారందరూ స్వాగతం పలుకుతున్నారు. వీరి కోరిక తీరే సమయం ఎప్పుడో మరి!పల్లె పండగ వారోత్సవాల్లో భాగంగా నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనుల గురించి ప్రస్తావిస్తూ నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల బాగోగులు, వారి జీవన స్థితిగతులు మెరుగుపరిచి పిఠాపురాన్ని ఒక మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు తీసుకుంటున్న చర్యలను ప్రజలకు వివరించారు.ప్రస్తుతం పవన్ కళ్యాణ్ కొనుగోలు చేసిన ప్రాంతంలో ఎకరా భూమి ధర మార్కెట్ విలువ 16 లక్షలు వరకు పలుకుతోంది. తాజాగా ఆయన మరో 12 ఎకరాలు కొనుగోలు చేయడం ఆసక్తికరంగా మారింది. ఈ భూమి విలువ ఎకరా 20 లక్షల వరకు ఉండొచ్చని అంచనా వేస్తున్నారు. అంటే ఈ 12 ఎకరాల ధర రెండు కోట్ల 40 లక్షల వరకు ఉంటుందని చెబుతున్నారు. అయితే పవన్ భూమి కొనుగోలు నేపథ్యంలో.. ఇతర జనసేన నేతలు సైతం అక్కడ భూముల పై పెట్టుబడి పెట్టేందుకు పెద్ద ఎత్తున ముందుకు వస్తున్నారు. దీంతో పిఠాపురంలో ధరలు ఒక్కసారిగా పెరిగాయి. ముఖ్యంగా సినీ ప్రముఖులు సైతం ఇక్కడ భూములు కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపుతున్నట్లు తెలుస్తోంది.

# కమలం గూటికి కన్నబాబు


**రాజమండ్రి-సూర్య వాస్తవం**



జగన్ ప్రభుత్వంలో వ్యవసాయ శాఖ మంత్రిగా పనిచేసిన కన్నబాబు అప్పట్లో ఎప్పుడు మీడియాలో ఫోకస్ అవుతుండేవారు. ఓటమి తర్వాత జగన్ ఎంతో నమ్మకంతో ఆయనకు జిల్లా పార్టీ బాధ్యతలు అప్పగించినా యాక్టివ్ రోల్ పోషించడం కాదు కదా.. అసలు కేడర్‌కు కనిపించడమే మానేశారు. పార్టీలు మార్చే అలవాటున్న కురసాల కొత్త స్కెచ్ ఏదైనా గీస్తున్నారా?2024 ఎన్నికల్లో ఘోరంగా ఓటమి పాలైన వైసీపీ కేవలం 11 సిట్లకే పరిమితం అవటంతో.. ఎన్నికల్లో పోటీ చేసిన ఆ పార్టీ అభ్యర్థుల్లో అత్యధికులు జనానికి ముఖం చాటేస్తున్నారు . జగన్ హయాంలో వ్యవసాయ శాఖ మంత్రిగా హల్‌చల్ చేసిన కాకినాడ రూరల్ శాసనసభ సభ్యుడు కురసాల కన్నబాబు కూడా ఓటమి తర్వాత కనిపించడం మానేశారు. అప్పట్లో చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఏదైనా మాట్లాడితే.. వెంటనే ప్రెస్ మీట్ పెట్టి తన వాక్చాతుర్యం ప్రదర్శించేవారు ఒకప్పుడు జర్నలిస్టుగా పనిచేసిన కన్నబాబు.. అమరావతికి వ్యతిరేకంగా వాయిస్ వినిపించిన ఆయన తనకు సంబంధం లేని సినిమా టికెట్ల విషయంలో బాలకృష్ణపై కూడా విమర్శలు కురిపించిన సందర్భాలు కూడా ఉన్నాయి.అలాంటాయన మొన్నఎన్నికల్లో ఓటమి తర్వాత ప్రజా జీవితానికి పూర్తిగా దూరమయ్యారు. ఎన్నికల ఫలితాలు తర్వాత క్యాడర్ కి కూడా అందుబాటులో లేకుండా పోయారని సొంత పార్టీ కార్యకర్తలే విమర్శిస్తున్నారు . ఓటమి తర్వాత కన్నబాబు పూర్తిగా సైలెంట్ అయినా.. జగన్ గత్యంతరం లేక ఆయనకే జిల్లా పార్టీ అధ్యక్ష బాధ్యతలు కట్టబెట్టారు. పార్టీ బాధ్యతలు అప్పగించినా ఆయన మాత్రం సైలెంట్ మోడ్ కంటిన్యూ చేస్తున్నారు. జిల్లాలో ఒక్క సీటు కూడా వైసీపీ గెలుచుకోలేకపోవడంతో అన్ని నియోజకవర్గాల పార్టీ శ్రేణుల్లో స్తబ్ధత ఏర్పడింది. పార్టీ వర్గాలను యాక్టివ్ చేయడానికని మాజీ మంత్రి కన్నబాబుని జిల్లా అధ్యక్షుడ్ని చేస్తే ఆయన తన సొంత లెక్కలతో సైలెంట్ అయ్యారన్న టాక్ వినిపిస్తుంది. ఢిల్లీ లెవెల్ లో లబీయింగ్ చేసుకుంటూ పార్టీ మారే ప్రయాత్నాలు చేసుకుంటున్నట్లు ప్రచారం జరుగుతుంది.కురసాల కన్నబాబు ప్రజారాజ్యం పార్టీ ఆవిర్భావం సమయంలో వైజాగ్‌లో ప్రముఖ దిన పత్రిక జర్నలిస్టు.. ఆ పరిచయాలతో కాకినాడ రూరల్ పీఆర్పీ టికెట్ దక్కించుకుని 2009లో శాసనసభ్యుడిగా అసెంబ్లీలో అడుగుపెట్టారు. 2014 నాటికి మారిన పరిస్థితుల్లో ఇండిపెండెంట్‌గా పోటీ చేసి ఓడిపోయిన ఆయన.. 2019 ఎన్నికల్లో వైసీపీలో చేరి రెండో సారి ఎమ్మెల్యేగా గెలిచి.. మంత్రి పదవి కూడా నిర్వహించారు . ప్రధానంగా కురసాల కన్నబాబు మంత్రిగా కొనసాగిన సమయంలో నియోజకవర్గంలో తండ్రి కురసాల సత్యనారాయణ, తమ్ముడు, సినీ దర్శకుడు కురసాల కళ్యాణ్‌కృష్ణ పెత్తనంతో అటు పార్టీ క్యాడర్ , ఇటు అధికార యంత్రాంగం ఇబ్బందులు ఎదుర్కొన్నారంటారు.

ముఖ్యంగా వైసీపీ పాలనలో సచివాలయం నిర్మాణాలు, సీసీ రోడ్ల నిర్మాణాల కాంట్రాక్టులు చేసిన కొందరు నాయకులు సదరు బిల్లులు మంజూరవ్వక ఇబ్బందులు పడ్డారు. అయితే రూరల్ మండలం లో ఉన్న పరిశ్రమల వద్ద సీఎస్ఆర్ నిధులతో చేపట్టిన పనుల కాంట్రాక్ట లు అన్నీ కురసాల కన్నబాబు తండ్రి కురసాల సత్యనారాయణ చేయించారు. వాటి బిల్లులు వెంటవెంటనే మంజూరు అయ్యాయి. దాంతో డబ్బులు వచ్చే పనులు మీకు రాని వాటిని మాకు ఇస్తారా అన్న అసంతృప్తి నాయకుల్లో ఎన్నికల సమయానికే వచ్చేసిందంటారు.ఎన్నికల్లో ఓటమి తర్వాత ఆ అసంతృప్తి బయటపడి పార్టీ నాయకులు, కార్యకర్తలు కన్నబాబుకు పూర్తిగా దూరం అయ్యారు. చాలా మంది వైసీపీకి గుడ్ బై చెప్పి తమ దారి తాము చూసుకుంటున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో జగన్ తిరిగి జిల్లా అధ్యక్ష పదవిని కన్నబాబుకు ఇవ్వడాన్ని పార్టీలో మిగిలి ఉన్న కొందరు కూడా తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. అధికారంలో ఉన్నప్పుడు కురసాల కన్నబాబు నివాసం ఎదురుగా పంచాయితీకి సంబంధించిన స్థలంలో తన క్యాంపు కార్యాలయం నడిపేవారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత శాసనసభ్యులు పంతం నానాజీ ఆదేశాలతో పంచాయితీ స్థలంలో నిర్మించిన దానికి నోటీసులు ఇచ్చి నిర్మాణాలను తొలగించారు.కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత కేవలం మూడు సార్లు మాత్రమే కురసాల కన్నబాబు మీడియా ముఖం చూశారు. పిఠాపురంలో మైనర్ బాలిక హత్యాచారం ఘటన, ఇసుక , మద్యం పాలసీలు, సూపర్ సిక్స్ పథకాల అమలు పై మాట్లాడిన ఆయన ఎక్కడ పవన్ కళ్యాణ్ పై నోరు జారకుండా కేవలం చంద్రబాబు పై విమర్శలు చేసి వెళ్లారు. ఆ విమర్శల్లో కూడా మునుపటి వాడి, వేడి కనిపించలేదు. ఆ మార్పును చూస్తూ ఆయన కూటమి ప్రభుత్వంతో సత్సంబంధాలు కోరుకుంటున్నారని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. టీడీపీ, జనసేనల్లో చేరే అవకాశం లేకపోవడంతో బీజేపీ గూటికి చేరాలని మంతనాలు జరిపినట్లు చెప్తున్నారు. మరి కాషాయ పార్టీ కన్నబాబుని ఏ మాత్రం కరుణిస్తుందో చూడాలి.


## పలు విద్యుత్ ప్రాజెక్టులను ప్రారంభించిన సిఎం చంద్రబాబు



**అమరావతి -సూర్య వాస్తవం:** రాష్ట్రంలో విద్యుత్ శాఖలో రూ.6 వేల కోట్ల విలువైన పనులను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. ఈ క్రమంలో అమరావతిలో విద్యుత్ సరఫరా కోసం 400/220 కేవీ గ్యాస్ ఇన్సు లేటెడ్ సబ్ స్టేషన్ (జీఐఎస్) సిఎం ప్రారంభించారు. రాష్ట్రంలో తొలిసారిగా తాళ్లాయపాలెంలో ట్రాన్స్ మిషన్ కార్పొరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ లిమిటెడ్ ద్వారా 220/440 కేవీ ఏర్పాటు చేశారు. రాజధాని పునర్‌నిర్మాణంపై చేసే క్రమంలో అమరావతిలో నిలిచిపోయిన నిర్మాణాలను చంద్రబాబు ప్రత్యక్షంగా వెళ్లి పరిశీలించారు. ఈ క్రమంలో రాష్ట్రంలో పలు ప్రాజెక్టులను వర్చువల్ గా ప్రారంభించారు. మొత్తంగా ఐదు సబ్‌స్టేషన్ల ప్రారంభించగా, మరో 14 సబ్‌స్టేషన్లకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సిఎం చంద్రబాబు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ మంత్రులు నారాయణ, గొట్టిపాటి రవి, కందుల దుర్గేష్, నాదెండ్ల మనోహర్, గుమ్మిడి సంధ్యారాణి, స్థానిక ఎం ఎల్ ఏ తెనాలి శ్రావణ్ కుమార్ ట్రాన్స్ కో సిఎండీ విజయానంద్ లు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే చొరవతో యాదమరి-గుడియాత్తం రోడ్డుకు మహర్దశ

## - త్వరలో యుద్ధప్రాతిపదికన రోడ్డు మరమ్మతుల పనులు



**చిత్తూరు-సూర్య వాస్తవం:** యాదమరి ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి యాదమరి - గుడియాత్తం రోడ్డు మరమ్మత్తు పనులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ని కోరారు. గురువారం చిత్తూరు జిల్లా సచివాలయంలో గల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ సుమిత్ కుమార్ మరియు ఆర్ అండ్ బి అధికారులతో కలిసి పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ సమీక్ష నిర్వహించారు. ఎన్నో ఏళ్ళుగా మరమ్మత్తు పనులకు నోచుకోకుండా ప్రయాణికులకు ప్రాణాలను బలికొంటున్న యాదమరి - గుడియాత్తం రోడ్డు మరమ్మత్తు పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళారు. ఈ విషయంపై సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ వేంటనే యాదమరి రహదారి మరమ్మత్తు పనులు చేపట్టేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ మాట్లాడుతూ.. ఎన్నికల హామీల్లో భాగంగా యాదమరి ప్రజలకు ఇచ్చిన మాటకు ప్రకారం తాను ఎమ్మెల్యేగా అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం చేసిన వేంటనే రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రిని కలిసి యాదమరి - గుడియాత్తం రోడ్డు మరమ్మత్తు పనులకు ప్రతిపాదన తీసుకెళ్ళడం జరిగిందన్నారు. యాదమరి రహదారిపై వాహన చోదకులు పడుతున్న ఇబ్బందులను సీఎం నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, సీఎం ఆదేశాల మేరకూ అధికారుల సమన్వయంతో యాదమరి - గుడియాత్తం రోడ్డును మరమ్మత్తు పనులకు నిధులు కేటాయించి త్వరలోనే మరమ్మత్తు పనులు ప్రారంభిస్తామని పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ తెలిపారు.

జిల్లాలో కరువు మండలాలలో

# ప్రత్యేక శ్రద్ధ వహిస్తాం

- జిల్లా పశుసంవర్ధక శాఖ జెడి ప్రభాకర్



**చిత్తూరు-సూర్య వాస్తవం:** జిల్లాలో కరువు మండలాల్లో పశుగ్రాసను నివృత్తి చేయడానికి అవసరమైన ఆర్థిక నివేదికలను ప్రభుత్వానికి సమర్పించామని జిల్లా పశుసంవర్ధక శాఖ జెడి ప్రభాకర్ అన్నారు. ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా మూడు మండలాలు అధిక కరువు ప్రదేశం, 13 మండలాలు మద్యస్థ కరువు ఉండడాన్ని మొత్తం 16 మండలాన్ని గుర్తించడం జరిగింది అన్నారు. జిల్లాలో 5,11,000 వేల లైవ్ స్టాక్ ఉండగా 90 రోజులకు సంబంధించి 2,30,374 మెట్రిక్ టన్నుల దాన అవసరం ఉండగా, ప్రస్తుతం స్టాకు 2,24,496 టన్నులు ఉందన్నారు. 6000 టన్నులు కొరత ఉండగా వాటికి సంబంధించి 11 కోట్ల నాలుగు లక్షల 585 రూపాయలకు సంబంధించి పశుగ్రాసము దాన నివేదికను ప్రభుత్వానికి సమర్పించామన్నారు. ప్రభుత్వం నుండి నిధులు మంజూరు కాగానే కరువు మండలాల్లో ప్రత్యేక శ్రద్ధ వహిస్తామన్నారు.

# బంగారు దొంగలించిన ముద్దాయి అరెస్టు



**చిత్తూరు-సూర్య వాస్తవం:** గత నెల 30వ తేదీన నమోదైన దొంగతనం కేసులో ముద్దాయిని అరెస్టు చేసినట్టు వన్ టౌన్ సీఐ జయరామయ్య తెలిపారు. గురువారం ఆయన మీడియాకు వెల్లడిస్తూ గత నెల 30వ తేదీన చిత్తూరు కట్టమంచిలోని అభయ సాయి గుడి వీధిలో నివాసం ఉంటున్న మధుసూదన్ ప్రసాద్ అనే వ్యక్తి ఇంట్లో రూ.9 లక్షల విలువ చేస్తే బంగారాన్ని దొంగతనం చేసినట్లు వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామన్నారు. ఎస్సై శ్రీనివాసులు బృందం కలిసి రాబడిన ఖచ్చితమైన సమాచారం మేరకు బెంగళూరులో బుధవారం సమీర్ ఖాన్ అనే ముద్దాయిని అరెస్టు చేసి గురువారం రిమాండ్ కు తరలించినట్లు వెల్లడించారు. గతంలో హైదరాబాదు బెంగళూరు లో సుమారు 12 కేసుల్లో 3 ఏళ్లు జైలు శిక్ష అనుభవించినట్లు తెలిపారు. ఈ కేసులో ప్రతిభ కనబరిచిన ఎస్ఐ శ్రీనివాసులు సిబ్బందిని అభినందించారు.

# చంద్రబాబు నివాస భవన నిర్మాణాన్ని పరిశీలన



**శాంతిపురం-సూర్య వాస్తవం:** మండల పరిధిలోని కడపల్లి పంచాయతీ శివపురం వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్మిస్తున్న ఇంటి నిర్మాణాన్ని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సతీమణి నారా బ్రాహ్మణి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంటి నిర్మాణాన్ని పరిశీలించేందుకు వచ్చిన నారా బ్రాహ్మణిని కుప్పం నియోజకవర్గ సమన్వయ కమిటీ చైర్మన్, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ ,ఏపి ఎస్ ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం, సీఎం వ్యక్తిగత కార్యదర్శి మనోహర్,తెలుగుదేశం పార్టీ సలహాదారులు నరేష్ ఆచారి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ సురేష్ బాబు ఆమెను మర్యాదపూర్వకంగా కలిశారు. ఇంటి నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని నిర్మాణం చేపడుతున్న ఎల్.ఎన్.టి ప్రతినిధులను ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు విశ్వనాథ్ నాయుడు, ప్రధాన కార్యదర్శి పివి నాగరాజు, మాజీ ఏఎంసీ సభ్యుడు నాగరాజు, నేతలు వీ.కేశవ,గోపాల్,ఉయ్యాల జయరాం రెడ్డి, బయ్యా రెడ్డి జమీర్ బాషా మహిళా నేతలు నియోజకవర్గ మహిళా నేతలు అనసూయ, చంద్రకళ, సుగుణమ్మ,వసంతమ్మ,భారతి త్రిలోక్, తదితరులు, రూరల్ సీఐ మల్లేష్ యాదవ్, రాళ్ళబూదుగూరు, రామకుప్పం ఎస్ఐలు ఐ.నరేష్, వెంకట మోహన్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# తులసిబాబు మరణం అత్యంత బాధాకరం



**చిత్తూరు-సూర్య వాస్తవం:** చిత్తూరు జిల్లా అండర్ 19 హాకీ కోచ్ అయినటువంటి తులసిబాబు నిన్న వేకువజామున ఒక టోర్నమెంట్ ముగించుకొని ఇంటికి తిరిగి వస్తుండగా చిత్తూరు నగరం మురకంబట్టు సమీపంలో గుర్తు తెలియని వాహనం ఢీకొని అక్కడికక్కడే మరణించడాన్న వార్త హృదయాన్ని కలచివేసింది. ఈ ఘటన పై జనసేన నాయకులు ఎం. మహేష్ స్వేరో మాట్లాడుతూ అతి చిన్న వయసులోనే ఎంతో కష్టపడి ఉన్నత చదువులు చదువుకొని, రాష్ట్ర స్థాయిలో మంచి గుర్తింపు తెచ్చుకున్న తులసి బాబు మరణం వారి కుటుంబానికే కాదు యావత్ క్రీడాలోకానికి తీరనిలోటు. నిరుపేద దళిత కుటుంబానికి చెందిన తులసిబాబు చిన్ననాటి నుండి చదువులోనూ, క్రీడల్లోనూ చాలా చురుకుగా అన్ని మెలకువలతో ఉండేవాడు. బి కొత్తకోట గురుకుల పాఠశాలలో చదివినప్పుడు కూడా తాను విశిష్ట ప్రతిభ కనబరిచేవాడు, జిల్లా, రాష్ట్ర స్థాయిలో గుర్తింపు తెచ్చుకొని హాకీ క్రీడలో ఎన్నో విజయాలు సాధించారు, తులసి బాబు మరణం అత్యంత బాధాకరం, వీరికి గురుకుల పూర్వ విద్యార్థుల తరఫున, స్వేరోస్ తరఫున, జనసేన పార్టీ తరఫున ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నాము. అలాగే తులసిబాబు కుటుంబానికి ఉమ్మడి కూటమి ప్రభుత్వం అండగా నిలిచేందుకు సంబంధిత అధికారులను, జిల్లా కలెక్టర్ ని, క్రీడా శాఖ మంత్రిని, స్థానిక ఎమ్మెల్యేలను, అలాగే ఆంధ్రప్రదేశ్ శాప్ చైర్మన్ రవి నాయుడు ని, సంప్రదించి తులసి బాబు కుటుంబానికి అన్ని విధాలుగా అండగా నిలిచేందుకు మా వంతు బాధ్యతగా కృషి చేస్తాము. తులసిబాబు భౌతికంగా మన మధ్య లేకపోయినప్పటికీ అతను తీర్చిదిద్దిన క్రీడాకారుల రూపంలో ఎప్పటికీ గుర్తుండిపోతాడని తెలియ జేస్తున్నాను.

క్యాన్సర్‌పై ప్రతిఒక్కరూ

# అవగాహన కలిగి ఉండాలి

- జిల్లా ఆరోగ్య వైద్యశాఖ అధికారి ప్రభావతి



**చిత్తూరు-సూర్య వాస్తవం:** క్యాన్సర్‌పై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఆరోగ్య వైద్య శాఖ అధికారి ప్రభావతి దేవి అన్నారు. గురువారం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి నుండి గాంధీ విగ్రహం వరకు జాతీయ క్యాన్సర్ అవగాహన ర్యాలీ ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ స్త్రీ, పురుషుల్లో వివిధ కాలేలా క్యాన్సర్ వ్యాధులు వస్తాయన్నారు. వీటికి చికిత్స లేదని నివారణ ఒక్కటే మార్గం అన్నారు. క్యాన్సర్ వ్యాధి లక్షణాలు, వాటి నివారణ గురించి ప్రతి ఒక్కరు ముందుగా తెలుసుకొని అప్రమత్తంగా ఉండాలన్నారు. జండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిఎంహెచ్వో వెంకట ప్రసాద్, సూపర్డెంట్ అరుణ్ కుమార్, ఇప్పుడమాలజిస్ట్ శ్రీవాణి, డాక్టర్ శిరీష, వైద్య అధికారులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ నివారణపై ప్రజలకు అవగాహన



**బంగారుపాళ్యం-సూర్య వాస్తవం:** బంగారుపాళ్యం మండలం కుమ్మరపల్లి పంచాయతీ నందు క్యాన్సర్ నివారణ పట్ల డాక్టర్ లోహిత్ చెంగల్రాయిన్ ఆధ్వర్యంలో గురువారం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రోహిత్ చెంగల్ రాయన్ మాట్లాడుతూ, క్యాన్సర్ రావడానికి ముఖ్య కారణాలను అక్కడి స్థానిక ప్రజలకు వివరించారు. పొగాకు గుట్కా హాండ్స్ లాంటివి వాడుట వలన క్యాన్సర్ సోకే ప్రభావం ఉందని కావున ప్రజలు అప్రమత్తంగా ఉండి వీటికి దూరంగా ఉండాలని అనారోగ్యం పాలు కాకుండా జాగ్రత్త తీసుకోవాలని డాక్టర్ లోహిత్ చంగల్ రాయన్ సూచించారు. కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ ఎన్ శరత్ కుమార్,అనూష, ఏఎన్ఎం ఉమా, ఎమ్మెల్ హెచ్పి లు ఆశలు తదితర గ్రామస్తులు పాల్గొన్నారు

# సుబ్రహ్మణ్యస్వామి ఆలయంలో మహా స్కంధ షష్టి



**చిత్తూరు, సూర్య వాస్తవం:** చిత్తూరు గిరింపేటలోని చంగల్ రాయ కొండలు వెలసిన సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో మహా స్కంద షష్టి మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా గురువారం ఉదయం 6 నుండి 12 వరకూ స్వామి వారికి ప్రత్యేక అభిషేకము అలంకారం ధూప దీప నైవేద్యము నిర్వహించారు. సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు ప్రభాకర్ మాట్లాడుతూ సూరసంహారాన్ని పురస్కరించుకుని భక్తులు అంగ ప్రదక్షిణము, సాష్టాంగ నమస్కారములతో స్వామి వారికి మృక్కులు చేసుకున్నారన్నారు. ఎనిమిదవ తేదీ మళ్లీ దైవయాన్ని సమేత సుబ్రమణ్య స్వామికి కళ్యాణ మహోత్సవం సాయంత్రం అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని భక్తులు పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

పీఎం విశ్వ కర్మ యోజన పథకం కింద

# అర్హులైన వారికి బ్యాంకు రుణాలు



**చిత్తూరు-సూర్య వాస్తవం:** జిల్లా లో పి ఎం విశ్వ కర్మ యోజనా పథకం కింద అర్హులైన వారికి రుణాలు మంజూరు చేయడంలో బ్యాంకర్లు సహకరించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. గురువారం సాయంత్రం జిల్లా సచివాలయంలోని సమావేశపు మందిరం నందు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పి ఎం విశ్వకర్మ యోజన కింద బ్యాంక్ రుణాలు మంజూరుకు సంబందించి డి ఆర్ డి ఏ, మెప్మాపి డిలు, ఎల్ డి ఎం, నైపుణ్యాభివృద్ధి అధికారి, బ్యాంకుల మేనేజర్లతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం పీఎం విశ్వకర్మ యోజనను ప్రారంభించిందని, కేవలం 5 శాతం వడ్డీకే రూ.3 లక్షల వరకు లోన్ అందించడం జరుగుతుందని, సంప్రదాయ పని ముట్లను, చేతి వృత్తులను ఉపయోగించి పని చేసే కళాకారుల కుటుంబ ఆధారిత వృత్తులను బలోపేతం చేయడమే ఈ పథకం ముఖ్య ఉద్దేశ్యమన్నారు.. చేతి పనుల వారు, కళాకారులు చేసే ఉత్పత్తుల నాణ్యతను పెంచడం, వారిని దేశీయ, గ్లోబల్ మార్కెట్ తో అనుసంధానించడం ఈ స్కీమ్ వెనుకున్న మరో ముఖ్య ఉద్దేశమన్నారు. ఈ పథకం కింద కేవలం 5 శాతం వడ్డీతో తొలి విడత కింద రూ. 1 లక్ష వరకు, రెండో విడత కింద రూ. 2 లక్షల రుణం అందిస్తారని, ఇది ఇతర లోన్లతో పోలిస్తే వడ్డీ చాలా తక్కువని అన్నారు. అర్హులైన వారికి రుణాలు మంజూరుకు బ్యాంకర్లు చొరవ చూపాలని, ప్రతి బ్యాంకుకు నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయడంలో బ్యాంకర్లు కృషి చేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు డి ఆర్ డి ఏ, మెప్మా పి డిలు రవి కుమార్ నాయుడు, రాదమ్మ, ఎల్ డి ఎం హరీష్, నైపుణ్యాభివృద్ధి అధికారి గుణశేఖర్ రెడ్డి, జి ఎం డి ఐ సి చంద్రశేఖర్ ఇతర బ్యాంక్ అధికారులు పాల్గొన్నారు.

# రూ.25 వేలు ఆర్థిక సాయం



**బంగారుపాళ్యం-సూర్య వాస్తవం:** బంగారుపాళ్యం మండలం ఎంవి గిరి రెవిన్యూ గ్రామం లో వీఆర్ఏగా పనిచేస్తున్న వరదయ్య ఆకస్మికంగా బుధవారం మరణించారు. బంగారు పాల్యం తాసిల్దార్ బాబు రాజేంద్రప్రసాద్ సూచన మేరకు మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ మధుసూదన్ సిబ్బందితో కలిసి గురువారం మట్టి ఖర్చులకు 25వేల రూపాయలను వారి సతీమణి అంబిక కు అందజేశారు. దహన సంస్కారాల కార్యక్రమానికి మండల వీఆర్ఏ సంఘ నాయకులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ దీపం.2 సిలిండర్లు

**- జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్**



**రాయచోటి - సూర్య వాస్తవం:** జిల్లాలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి దీపం 2 పథకం ద్వారా ఉచిత సిలిండర్ రాయితీ లభిస్తుందని అన్నమయ్య జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లాలో నవంబర్ ఒకటో తేదీ నుంచి దీపం 2 పథకం ప్రారంభించడం జరిగిందని చెప్పారు. గురువారం రాయచోటి కలెక్టరేట్ లోని పి జి ఆర్ ఎస్ హాలులో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో జెసి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లాలో నవంబర్ ఒకటో తేదీ నుంచి దీపం 2 పథకం ప్రారంభించడం జరిగిందన్నారు. జిల్లావ్యాప్తంగా ఆయా నియోజకవర్గాలలో శాసన సభ్యులందరూ, ప్రజా ప్రతినిధుల ద్వారా ఈ పథకాన్ని ప్రారంభించడం జరిగింది. దీపం-2 పథకానికి జిల్లా వ్యాప్తంగా మంచి స్పందన వస్తోందని చెప్పారు. ఇప్పటివరకు జిల్లాలో 33 వేలకు పైగా సిలిండర్లు బుక్ చేసుకున్నారు. అందులో దాదాపు 21 సిలిండర్లు డెలివరీ కూడా చేశారు. ఉచిత సిలిండర్ పొందడానికి ప్రతి ఒక్కరికి ఆక్టివ్ ఎల్పిజి కనెక్షన్, రైస్ కార్డ్, ఆధార్ కార్డు ఉంటే చాలు. సిలిండర్ బుక్ చేసుకున్న వెంటనే మొబైల్ కు మెసేజ్ వస్తుంది. మెసేజ్ రావడం లేదని కొంతమంది నుంచి ఫిర్యాదు అందుతోంది. ఈ పథకంలో ఎవరికైనా ఏదైనా ఫిర్యాదు ఉంటే 1967 నెంబర్ కు ఫోన్ చేసి ఎల్పిజి నెంబర్ లేదా ఫోన్ నెంబర్ లేదా ఆధార్ నెంబర్, రైస్ కార్డ్ నెంబర్ తెలుపవచ్చును అని అన్నారు. లేదా సచివాలయాల్లో పీజీఆర్ఎస్ పోర్టల్ లో ఫిర్యాదు చేయవచ్చును అని అన్నారు. వెంటనే సమస్య పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుంది. ఈ పథకానికి అర్హత గురించి కూడా తెలుసుకోవడానికి 1967 కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చును అని చెప్పారు. దీపం ఒకటి లబ్ధిదారులకు మాత్రమే ఈ పథకం వర్తిస్తుంది అన్న వదంతులను ఎవరు నమ్మరాదని చేసి చెప్పారు. ఆక్టివ్ ఎల్పీజీ కనెక్షన్, రైస్ కార్డ్, ఆధార్ కార్డ్ ఉంటే ప్రతి ఒక్కరూ అర్హులే. ఎవరు ఆత్రుత పడాల్సిన అవసరం లేదు అని అన్నారు. సంవత్సరానికి మూడు సిలిండర్లు ఉచితంగా అందజేయడం జరుగుతుంది. అక్టోబర్ 31 నుంచి మార్చి 31 వరకు ఒక బ్లాక్గా పరిగణిస్తారు. సాధారణంగా సిలిండర్ ఏ విధంగా ఆన్లైన్ ద్వారా బుక్ చేస్తారో అలాగే బుక్ చేయాలి. సిలిండర్ డెలివరీ అయిన 24 నుంచి 48 గంటల్లోపు రాయితీ వారి అకౌంట్ కు నేరుగా జమ చేయడం జరుగుతుందని చెప్పారు. జిల్లాలోని ప్రతి ఏజెన్సీ ద్వారా ఈకేవైసీ చేయడం జరుగుతుంది. ప్రతి ఏజెన్సీ వద్ద అర్హుల లిస్టు కూడాఉంది.ఎవరైనాపరిశీలించుకోవచ్చునని జేసీ అన్నారు. సమావేశంలో డిఎస్ఓ రఘురాం మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు దీపం-2 పథకం కింద ఇప్పటివరకు 9434 మందికి రూ. 76.44 లక్షల రాయితీ లబ్ధిదారుల అకౌంట్లో జమ చేయడం జరిగింది. ఇది కంటిన్యూ ప్రాసెస్ అని సిలిండర్ డెలివరీ అయిన పిదప రాయితీ అకౌంట్లో జమ అవుతూనే ఉంటుందన్నారు. ఉచిత సిలిండర్ దీపం-2 పథకానికి సంబంధించి ఏదైనా గ్రీవెన్స్ ఉంటే 1967 నెంబర్ కు ఫోన్ చేసి తెలపవచ్చునన్నారు. లేదా తాసిల్దారు సిఎస్డిటి, ఆయిల్ కార్పొరేషన్ సేల్స్ ఆఫీసర్ డీఎస్ఓ లకు ఏదైనా సమస్య ఉంటే ఫిర్యాదు చేసి తెలుపవచ్చు అని చెప్పారు.

# సభ్యత్వ నమోదులో ప్రథమ స్థానంలో నిలపాలి




**కడప - సూర్య వాస్తవం:** రాజంపేట నియోజకవర్గం రాజంపేట రూరల్ కూచివారిపల్లి టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న రాజంపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ సుగవాసి బాల సుబ్రహ్మణ్యం. అనంతరం సుగవాసి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ సభ్యత్వం పొందిన కార్యకర్తకు ఇన్సూరెన్స్ ద్వారా ఐదు లక్షల రూపాయల చెక్కును అందజేస్తుంది. అలాగే రాష్ట్రంలోనే మన రాజంపేట నియోజకవర్గంలో టీడీపీ సభ్యత్వాన్ని ఎక్కువ మంది కార్యకర్తలకు ఇప్పించి ప్రథమ స్థానంలో నిలపాలని మాట్లాడడం జరిగింది.అలాగే వంద రూపాయల సభ్యత్వానికి అయిదు లక్షల ఇన్సూరెన్స్ టీడీపీ సభ్యత్వం తీసుకుంటే మీ కుటుంబానికి అండగా ఉంటుంది. మన కుటుంబాల కోసం మన సీఎం అలోచించి 2లక్షలు ఉన్న భీమను 5లక్షలకు పెంచి మన పాలిట దేవుడయ్యారు అని రాజంపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ సుగవాసి బాల సుబ్రహ్మణ్యం" మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు లక్ష్మి నారాయణ, గీతాంజలి రమణ, దగ్గుపాటి రవి, దగ్గుపాటి బ్రహ్మయ్య, రామ నర్సింహులు, వెంకటయ్య, కిషోర్, జగదీష్, నరసింహ, రవి, రాజశేఖర్, సంజీవరావు, శామీర్ భాష, రమణ, నరసింహులు, శ్రీలత, రమాదేవి, శాంత కుమారి, సరస్వతి, విజయ, కూచివారిపల్లి గ్రామ ప్రజలు, మహిళలు మరియు టీడీపీ, జనసేన, బిజెపి పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# క్యాన్సర్‌పై అవగాహన ర్యాలీ




**మైదుకూరు - సూర్య వాస్తవం:** మైదుకూరు నియోజకవర్గం లోని చాపాడు మండలంలోని చాపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ ఓబులేసు, నక్కలదిన్నె ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో డాక్టరు కావ్య మాధురి, ఖాదర్ పల్లె సచివాలయం లో డాక్టర్ శ్రీవాణి ఆధ్వర్యంలో క్యాన్సర్ వ్యాధి పై ర్యాలీ మరియు అవగాహన ప్రజలకు వివరించారు.
సందర్బంగా డాక్టర్లు శ్రీవాణి, కావ్య మాధురి, ఓబులేసు లు మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కల్పించడం, వ్యాధి లక్షణాలు గుర్తించడం, సమర్ధ వంతమైన చికిత్సా విధానాలు గురించి ప్రజలకు వివరించాలని వారి తెలియజేశారు.
**క్యాన్సర్ లక్షణాలు:** మలమూత్ర విసర్జన లో మార్పులు, మూత్ర విసర్జన చేయడంలో ఇబ్బంది,విరేచనాలు ,మలబద్ధకం , పొత్తి కడుపు నొప్పి,చర్మంలో మార్పులు, అసాధారణ రక్త స్రావం , మానని పుండ్లు, ఋతు క్రమంలో మార్పులు,రొమ్ములో గడ్డలు, రొమ్ములపై దురద, జీర్ణ సంబంధమైన సమస్యలు, మింగడంలో ఇబ్బంది,పుట్టుమచ్చ ల్లో మార్పులు రావడం, నిరంతర దగ్గు,గొంతు బొంగురుపోవడం,, అలసట, బరువు తగ్గడం, ఆకలి లేకపోవడం , నోటి దుర్వాసన మందపాటి చర్మం ,నిరంతరం అజీర్తి, లాంటి లక్షణాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి యం.రాఘవయ్య, సూపర్ వైజర్స్ సరస్వతీ, బాబూరెడ్డీ, యం ఎల్ హెచ్ పి లు కీర్తి, అరుణ, ఫార్మసీ అధికారి సుభాషిణి, ల్యాబ్ టెక్నీషియన్ పద్మావతీ,స్టాఫ్ నర్స్ సునీత, ఏఎన్ యం లు సుజాత, ఆరోగ్య మేరీ, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు జయమ్మ, గౌతమీ, రోజమ్మ తదితరులు పాల్గొన్నారు.

# శ్మశానానికి దారి కోసం వినతి




**సిద్దవటం - సూర్యవాస్తవం:** స్మశానవాటికకు దారి లేక దారి పక్కనే శవాన్ని పాతిపెట్టాం..అగ్ర వర్ణ కులస్తులు పెన్నానదిలోకి వెళ్లకుండా వాగును పూడ్చి పొలం చేసుకున్నారు. తమ గ్రామంలో ఎవరన్నా చనిపోతే మేము ఎక్కడ శవాన్ని పాతి పెట్టాలో తెలియడం లేదు. వివక్షత చూపుతున్న వారిపై చర్యలు తీసుకోవాలి. ఇది సిద్దవటం మండలంలోని ఎస్ రాజంపేట ఎస్సీ ల ఆవేదన. మండలకేంద్రమైన సిద్దవటం ఇంచార్జి తహసీల్దార్ మాధవి లత కు ఎస్ రాజంపేట ఎస్సీ లు తమ గ్రామంలోని స్మశాన వాటికకు దారి సమస్యను పరిష్కారించాలని గురువారం వినతి పత్రం సమర్పించారు. వినతి పత్రం మేరకు వివరాలిలా ఉన్నాయి. సిద్దవటం మండలం ఎస్. రాజంపేట గ్రామస్తులం మాకు స్మశానం లేక పక్కన వున్న పెన్నా నదిలో శవాలను పాతిపెట్టేవాళ్లము. స్మశాన వాటికకు వెళ్ళడానికి సుమారు 30 సంవత్సరాల కిందట ఉమ్మడి కడప జిల్లా కలెక్టరు తమ గ్రామానికి స్మశానవాటికకు వెళ్ళటానికి దారి కాకర్ల చెన్నారెడ్డి అనే రైతు పొలములో నుండి తమకు దారి మంజూరు చేశారు. వారికి భూమి నష్టం జరిగింది. కాబట్టి ప్రభుత్వ భూమి సుమారు 40 సెంట్లు భూమిని ఇవ్వడం జరిగింది. అయితే వారి కుమారుడు అయిన కాకర్ల ప్రతాప్ రెడ్డి అనే వ్యక్తి ఈ స్మశాన వాటిక దారి మాది ఈ దారిలో వెళితే మర్యాదగా వుండదు ఎవరిని అడిగి పోతున్నారు. అని భూతులు మాట్లాడుతున్నాడు. తమ గ్రామంలో ఎవరన్నా చనిపోతే మేము ఎక్కడ శవాన్ని పాతి పెట్టాలో తెలియడం లేదు గతిలేక దారి పక్కనే పాతిపెట్టడం జరిగింది. రాబోయె కాలానికి మేము ఎక్కడకి వెళ్ళాలి. అలాగే మా గ్రామంలోని మరియు అడవిలోని వరద నీరు పెన్నా నదిలోకి వెళ్ళడానికి వాగు వుండేది కాని వారు దాన్నీ కూడా పూడిచ్చి పోలాన్ని చేసుకున్నారు. వర్షం నీరు ఎలా వెళ్లలేక మా ఇండ్లలోకి వస్తున్నాయి. ఎస్సీ (మాల) లు గా వున్న మామీద కుల వివక్ష చూపుతున్న కాకర్ల ప్రతాప్ రెడ్డి అనే వారి మీద చర్య తీసుకోని మా గ్రామానికి మీ సమక్షంలో న్యాయం చేయవలసిందిగా ప్రార్ధిస్తున్నామని లో వారు పేర్కొన్నారు.

# చెక్ బౌన్స్ కేసులో వ్యక్తికి జైలు

**చింతకొమ్మదిన్నె - సూర్య వాస్తవం:** చెక్ బౌన్స్ కేసులో కడప నగరానికి చెందిన తలారి వెంకటేశ్వర్లకు ఆరు నెలలు జైలు శిక్షతోపాటు, తొమ్మిది లక్షల ఇరవై ఒక్క వెయ్యి రూపాయలను జరిమానాగా విధించినట్లు గురువారం జిల్లా స్పెషల్ ఏ ఎఫ్ ఏ ఎం ఫర్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ కోర్టు తెలిపింది. జరిమానా విధించిన మొత్తాన్ని తగిన సమయంలో చెల్లించని యెడల మరో రెండు లక్షలు జరిమానాలతో పాటు, మరో రెండు నెలల పాటు జైలు శిక్షణ విధించినున్నట్లు తెలిపారు.

# నిశ్చితార్థ వేడుకల్లో వైఎస్ఆర్‌సీపీ జిల్లా అధ్యక్షుడు



**చింతకొమ్మదిన్నె - సూర్య వాస్తవం:** కడప నగర సమీపంలోని శుభం కన్వెన్షన్ హల్ లో గురువారం ఊటుకూరుకు చెందిన వైఎస్ఆర్సిపి నాయకుడు చీమల శివరామిరెడ్డి కుమారుడు, బయనపల్లి గ్రామానికి చెందిన వైఎస్ఆర్ సీపీ నాయకుడు కమలకూరి శ్రీనివాసుల రెడ్డి కుమార్తెల నిశ్చితార్థ వేడుకలకు వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షుడు పి రవీంద్రనాథరెడ్డి, కమలాపురం నియోజకవర్గం వైయస్సార్సీపి ఇంచార్జ్ పి నరేన్ రామానుజులరెడ్డిలు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమానికి మండల వైఎస్సార్ సీపీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# క్యాన్సర్ నివారణ అవగాహన అవసరం

**- ప్రభుత్వ వైద్యాధికారులు**

**- డాక్టర్ సురేష్ బాబు, డాక్టర్ హేమలత, డాక్టర్ వికసిత, డాక్టర్ రోషిణి**





**దువ్వూరు - సూర్య వాస్తవం :** ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, దువ్వూరు నందు, నేషనల్ క్యాన్సర్ అవేర్నెస్ డే" అవగాహన ,ర్యాలీ కార్యక్రమాలు నిర్వహించినట్లు ప్రభుత్వ వైద్యాధికారులు తెలిపారు . ఈ సందర్భంగా దువ్వూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రభుత్వ వైద్యాధికారులు డాక్టర్ సురేష్ బాబు, మెడికల్ ఆఫీసర్. మరియు డాక్టర్.పి, వికసిత, డాక్టర్ షేక్. రోషిణి, డాక్టర్ పి. హేమలత ఆధ్వర్యంలో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి దువ్వూరు గ్రామము లో ర్యాలీ నిర్వహించడమైనది, ఈ ర్యాలీలో జాతీయ క్యాన్సర్ వ్యాధి గురించి ప్రజలకు వివరించారు ఈ కార్యక్రమంలో ఆప్తాలామిక్ ఆఫీసర్ జీ. చంద్రమౌళి. సిహెచ్ఓ విజయకుమారి, సూపర్వైజర్ మేరీ సువర్ణ, ఆరోగ్య విస్తరణ అధికారి రాజగోపాల్ మల్టీ పర్పస్ హెల్త్ ఎక్సటెన్స్ ఆఫీసర్, ఏఎన్ఎంలు, సచివాలయ సి హెచ్ ఓ లు, హాస్పటల్ సిబ్బంది , ల్యాబ్ టెక్నీషియన్ యన్, బయన్న, ఆశా కార్యకర్తలు, ఇతర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నూతన గురు నిలయాన్ని ప్రారంభించిన కథోలిక మేత్రాసన పీఠాధిపతి గాలిబాలి




**లక్కిరెడ్డిపల్లి - సూర్య వాస్తవం:** మండల కేంద్రంలోని రాయచోటి-వేంపల్లి జాతీయ రహదారిలో వెలసినటువంటి సెయింట్ జోసెఫ్ క్యాథలిక్ చర్చి ఆవరణలో నూతన గురు నిలయాన్ని గురువారం కడప కథోలిక మేత్రాసన పీఠాధిపతి రెవరెండ్ డాక్టర్ గాలిబాలి ప్రారంభించారు.ఈ సందర్భంగా లక్కిరెడ్డిపల్లి విచారణ గురువులు రెవరెండ్ ఫాదర్ విజయమోహన్ రెడ్డి మాట్లాడుతూ కథోలిక గురువుగా 40 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకొని నూతన గురు నిలయాన్ని ప్రారంభించినట్లు ఆయన తెలిపారు.లక్కిరెడ్డిపల్లి విచారణ గత 20 సంవత్సరములుగా దినదినాభివృద్ధి చెందుతూ ఉందని రాబోయే రోజుల్లో ఇంకా మెండుగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని ఆయన తెలియజేశారు. అనంతరం బిషప్ గాలిబాలి ఆధ్వర్యంలో దివ్యబలి పూజను ఘనంగా సమర్పించారు.అనంతరం చర్చి ఆవరణలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కడప మేత్రసన గురువులు, కన్యా స్త్రీలు, సంఘ పెద్దలు, విశ్వాసులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కొనసాగుతున్న సీఐడీ తనిఖీలు




**మదనపల్లె క్రైమ్ - సూర్య వాస్తవం:** మదనపల్లె సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రికార్డు గదిని సిఐడి అధికారులు తనిఖీ చేస్తున్నారు. బుధవారం రోజు సబ్ రిజిస్టర్ కార్యాలయంలో మదనపల్లె సబ్ డివిజన్ పరిధిలోని అన్ని మండలాల ఫ్రీహోల్డ్ భూములకు సంబంధించి ఈసీ, నకల్లు, ఆర్ హెచ్ లతో పాటు వివిధ రకాల రికార్డులను సిఐడి అధికారులు తనిఖీ చేసిన విషయం పాఠకులకు విధితమే. కాగా మదనపల్లె సబ్ రిజిస్టర్ కార్యాలయంలో గురువారం అయిన రెండవ రోజు రెండవ రోజు కార్యాలయంలోని కంప్యూటర్లు, హార్డ్ డిస్కులను క్షుణ్ణంగా తనిఖీచేస్తున్నారు. అనంతరం రికార్డు గదిలో ప్రతి ఫైలును పరిశీలిస్తున్నారు. సబ్ కలెక్టరేట్ ఫైళ్ల దగ్ధం కేసుపై ఈ తనిఖీలు జరుగుతున్నాయని అధికారులు వెల్లడించారు. అయితే ఎలాంటి ఫైల్లు హార్డ్ డిస్కును స్వాధీనం చేసుకోలేదని కేవలం తనిఖీలు మాత్రమే చేస్తున్నామని సిఐడి అధికారులు తెలిపారు.

## జిల్లా యువత "యువ ఉత్సవ్ " లో పాల్గొనండి

### - జిల్లా యువ అధికారి మణికంఠ



**మైదుకూరు – సూర్య వాస్తవం:** యువత జిల్లా స్థాయి యువ ఉత్సవాలలో పాల్గొని తమ ప్రతిభను నిరూపించుకోవాలని నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువ అధికారి కె.మణికంఠ పిలుపునిచ్చారు. భారత ప్రభుత్వం యువజన వ్యవహారాలు క్రీడల మంత్రిత్వశాఖ నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో యోగి వేమన విశ్వావిద్యాలయం కడపలో జరుగుతుందని. ఈ యువ ఉత్సవ్‌లో ( ఇండియా ఏ2047 ) అనే అంశం పై పెయింటింగ్, కవితవ్యం, మొబైల్, ఫొటోగ్రఫీ, డిక్లేమసిన్, విభాగాలలో వ్యక్తిగత పోటీలు మరియు కల్చరల్ ట్రెడిషనల్, ఫోక్ ( గ్రూప్ ), సైన్స్ ఎక్విబిషన్ మేళా పోటీలలో గ్రూప్, వ్యక్తిగత పోటీలు ఉంటాయని, ఈ పోటీలు జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి , రాష్ట్ర స్థాయి నుంచి దేశ స్థాయి కి పంపబడును గెలుపొందిన అలాగే గెలుపొందిన విజేతలకు ప్రథమ ,ద్వితీయ, తృతీయ నగదు బహుమతులు ఉంటాయన్నారు .. కావున జిల్లా లోని యువత ఈ పోటీలలో పాల్గొని తమ ప్రతిభను నిరూపించుకోవాలని అలాగే యువ ఉత్సవ్ లో వీరివి పాల్గొని జయప్రదం చేయాలనీ అయన కోరారు. యువ ఉత్సవ్ లో తమ పేర్లు నమోదు చేసుకోవడానికి లింక్ ను ఉపయోగించు కోవాలన్నారు. ఇతర వివరాములకు ఈ 9177616677 మొబైల్ నెంబర్ సంప్రదించలన్నారు.

## శాఫ్ ఛైర్మన్ రవినాయుడుకి సన్మానం



**కడప – సూర్య వాస్తవం:** అలాగే రాజంపేట లో స్పోర్ట్స్ గేమ్సును ప్రోత్స హిస్తూ క్రీడాకారులు ఇతర ప్రాంతాలకు వెళ్ళ దానికి మైదానముల లో అన్ని కోర్టు లు ఏర్పాటు చేసుకోవడానికి నిధులు కేటాయించాలని వారిని కోరారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా లీగల్ సెల్ అధ్యక్షుడు లక్ష్మీ నారాయణ. గీతాంజలి విద్యాసంస్థలు అధినేత తెలుగుదేశం నాయకుడు సంబావు వెంకటరమణ విశ్రాంత వ్యాయామ అధికారి శామీర్ భాష. పట్టణ మాజీ అధ్యక్షుడు సంజీవ రావు తెలుగుయువత రాష్ట్ర నాయకుడు రేవూరి నరసింహ, నగినేని నాగేశ్వర్ రావు, చుండువారిపల్లి రమణ తదితర నాయకులు పాల్గొన్నారు.

## టీడీపీ సభ్యత్వ నమోదు



**పులివెందుల – సూర్య వాస్తవం:** పులివెందుల పట్టణంలోని జెండా మ ను వీధిలో గురువారం టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని టిడిపి జిల్లా అధికార ప్రతినిధి గూడు సబ్ బాబా ఫక్రుద్దీన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెండామాను వీధిలో సుమారు 500 మంది టిడిపి సభ్యత్వాన్ని నమోదు చేయించుకున్నారు. ఈ సందర్భంగా బాబా ఫక్రుద్దీన్ మాట్లాడుతూ పులివెందుల పట్టణంలో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తుందన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి సభ్యత్వాన్ని నమోదు చేయించుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు చంద్రబాబు నాయుడు చేసేటువంటి మంచి కార్యక్రమాలను సూపర్ సిక్స్ పథకాలకు ఆకర్షితులైనటువంటి ప్రజలు ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొంటున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరి మృతి



**సిద్దవటం – సూర్యవాస్తవం:** వివాహ రోజుకు ముందు రోజే దంపతులు ఇరువురు రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందిన సంఘటన వల్లూరు వద్ద చోటు చేసుకుంది. ఈ సంఘటనకు సంభందించిన వివరాలిలా ఉన్నాయి. సిద్దవటం మండలంలోని భాకరాపేట సమీపంలోని 11 వ ఏపీఎస్పీ బెటాలియన్ కు చెందిన కానిస్టేబుల్ పిసి 1130 శివ యూనిట్ ఆసుపత్రి సపోర్టింగ్ స్టాఫ్ గా విధులు నిర్వహిస్తున్నాడు. కానిస్టేబుల్ శివ (40) కడపలో నివాసం ఉంటుండగా భార్య సైలజ (35) తో కలిసి స్వగ్రామమైన కమలాపురం వెళ్లి అక్కడి నుంచి కడపకు ద్విచక్ర వాహనంలో కడపకు వస్తుండగా ద్విచక్ర వాహనాన్ని వల్లూరు వద్ద లారీ ఢీ కుంది. ఈ ప్రమాదంలో కానిస్టేబుల్ తో పాటుగా అతని భార్య ఇరువురు అక్కడికక్కడే మృతి చెందారు. మృతులకు 7 వ తరగతి చదువుకుంటున్న విగ్నేష్, 4 వ తరగతి రిత్విక్ అనే ఇరువురు కుమారులు కలరు. విషయాన్ని తెలుసుకున్న ఏపీఎస్పీ ఇంచార్జి కామాండెంట్ డి నాగేశ్వరప్ప ఆదేశాల మేరకు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృత దేహాలను కడప రిమ్స్ ఆసుపత్రికి తరలించారు. రిమ్స్ ఆసుపత్రి వద్ద చేరుకున్న మృతదేహాలను ఇంచార్జి కమాండెంట్ డి నాగేశ్వరప్ప, అసిస్టెంట్ కమాండెంట్ వెంకట రెడ్డి లు, ఆర్ఐ, ఆర్ఎస్ఐ, ఎఆర్ఎస్ఐ, పోలీస్ సిబ్బంది ఘనంగా నివాళులు అర్పించారు.

# అయ్యప్పస్వామి ఆలయ ఉత్సవ కమిటీ ఏర్పాటు



**మదనపల్లె క్రైమ్ – సూర్య వాస్తవం:** మదనపల్లె పట్టణంలో ప్రసిద్ధిగాంచిన అయ్యప్ప స్వామి దేవాలయ ఉత్సవ కమిటీని స్థానిక ఎమ్మెల్యే షాజహాన్ భాష ఆదేశాల మేరకు గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పట్టణంలోని వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, స్వామి భక్తులు, పట్టణ ప్రముఖులు సమక్షంలో ఈవో రమణ కమిటీ మెంబర్లను ప్రకటించారు. ముఖ్యంగా కమిటీ లో అధ్యక్ష, కార్యదర్శులు వివిధ రకాల పోస్టులు ఏమీ లేకుండా అందరూ సమానంగా ఉండే విధంగా కమిటీ ని ఏర్పాటు చేయాలని పట్టణ టిడిపి సీనియర్ నాయకులు, మార్పురీ సుధాకర్ నాయుడు ఎమ్మెల్యేకి విన్నవించడంతో ఆ మేరకు కమిటీని మెంబర్ల తోనే ప్రకటించారు. కమిటీ మెంబర్ల వివరాలు.. మార్పురి సుధాకర్ నాయుడు, భాస్కర్ నాయుడు, శివమూర్తి, నాగభూషణ్ రెడ్డి, రాజ్ భవన్ రాజు, డంకనాచారి, శశి కుమార్, బాలకృష్ణ, ప్రవీణ్, శ్రీనివాసులు నాయుడు, సోమశేఖర్, మహేష్, మల్లి నాయక్, హేమంత్, రమణ రావు, ఆంజనేయులు, బి మల్లికార్జున, అంజనప్ప, ఆనంద నాయుడు, ఎంసీ నరసింహులు ఉన్నారు. ఈ సందర్భంగా సుధాకర్ నాయుడు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి కోసం కమిటీ అహర్నిశలు కృషి చేస్తుందన్నారు. వచ్చే ఏడాది జనవరి లో సంక్రాంతి రోజున వచ్చే మకరజ్యోతి కి అయ్యప్ప స్వామి భక్తులు ఎక్కువగా మాలధారణ ధరించే అవకాశం ఉందని, ఆలయానికి వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. స్వామి భక్తులకు ఆలయంలోనే అన్నదానం ఏర్పాటు చేస్తున్నామని, పట్టణ ప్రజలు, ప్రముఖులు, ఆలయ అభివృద్ధికి సహకరించి ధారాళంగా విరాళాలు అందజేయాలని కోరారు. ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకొస్తే వాటిని తప్పక పరిష్కరిస్తామని తెలియజేశారు. నూతన కమిటీ మెంబర్లకు ఎమ్మెల్యే షాజహాన్ భాష, కూటమి నాయకులు, పలువురు ప్రముఖులు, అభినందనలు తెలియజేశారు.

# చతుర్ముఖి సింహ అవార్డుకు భూమిరెడ్డి రవికళ్యాణ్



**మైదుకూరు – సూర్య వాస్తవం:** తెలంగాణ రాష్ట్రం కరీంనగర్ లో జరిగే జాతీయస్థాయి, చతుర్ముఖ సింహ అవార్డుకు ఎన్నికైన భూమిరెడ్డి రవికళ్యాణ్ కళ, సామాజిక సేవ రంగాలలో సేవలను గుర్తిస్తూ ముంబై నేతాజీ సుభాష్ చంద్రబోస్ రాష్ట్ర రత్న అవార్డు గ్రహీత భూమిరెడ్డి రవి కళ్యాణ్ కు తెలంగాణ రాష్ట్రం కరీంనగర్ ఫిలిం భవన్ వేదికగా జాతీయస్థాయి, చతుర్ముఖ సింహ అవార్డుతో సన్మానం ఆంధ్రప్రదేశ్ కడప జిల్లా మైదుకూరు మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన భూమిరెడ్డి మనోహర్ భూమిరెడ్డి మార్తమ్మ దంపతుల చివరి కుమారుడు జాతీయ సేవా పథకం ఉత్తమ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ అవార్డు, ముంబై నేతాజీ సుభాష్ చంద్రబోస్ రాష్ట్ర రత్న అవార్డు గ్రహీత భూమిరెడ్డి రవి కళ్యాణ్ కు జాతీయ స్థాయి చతుర్ముఖ సింహ 2024 పురస్కారం శ్రీ ఆర్యాణి సకల కళా వేదిక (595/24) కరీంనగర్ వారి ఆధ్వర్యంలో నవంబర్ మాసంలో కరీంనగర్ వేదికగా భారతదేశ కీర్తి ప్రతిష్టలు పెంపొందించే విధంగా విద్య, వైద్యం వ్యవసాయం సాహిత్యం కళ, గానం నాట్యం విభిన్న విలక్షణ పర్యాటక సామాజిక సేవ ఇత్యాది రంగాలలో విశిష్ట సేవలు అందించిన ప్రతిభావంతులకు జాతీయస్థాయి చతుర్ముఖ సింహ 2024 పురస్కారాలు అందజేస్తున్నట్లు వేదిక నిర్వాహకులు ఈ పత్రిక ప్రకటన ద్వారా తెలియజేయడం జరిగింది. ఈ అవార్డు ప్రదానంలో భాగంగా చతుర్ముఖ సింహ అవార్డుతో పాటు 19 ఐ 13 సైజు పురస్కార పత్రాన్ని గ్లిట్టర్ తో ఫ్రేమ్ చేయించి బంగారు పతకంతో సకలసన్మాన సత్కారాలతో అందజేయడం జరుగుతుందని తెలిపారు. భూమిరెడ్డి రవికళ్యాణ్ మైదుకూరు లోని శ్రీ బాల శివ యోగేంద్ర మహారాజు డిగ్రీ కళాశాలలో వైస్ ప్రిన్సిపాల్ తెలుగు లెక్చరర్ గా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ గా, కాజీపేట సాహిత్య డిగ్రీ కళాశాలలో తెలుగు లెక్చరర్ గా, శ్రీ వెంకటేశ్వర చారిటబుల్ ట్రస్ట్ జాయింట్ సెక్రటరీగా జర్నలిస్టుగా, కళా, సేవా రంగాలలో తనదైన శైలిని ప్రదర్శిస్తూ 23 సార్లు రక్తదానం చేయడం జరిగిందని సమాజసేవ దేశభక్తి ఊపిరిగా పనిచేస్తూ ముందుకు సాగుతున్నారని జాతీయస్థాయి చతుర్ముఖ సింహం అవార్డుకు ఎన్నిక కావడం ఎంతో సంతోషదాయకమని తెలిపారు.

## విద్యుత్ బిల్లు కేంద్రంలో సిబ్బంది

# లేకపోవడంతో వెనుదిరిగిన వినియోగదారులు



**చెన్నూరు – సూర్య వాస్తవం:** మండల కేంద్రమైన చెన్నూరు ట్రంకు రోడ్ లో ఉన్న విద్యుత్ బిల్లు కేంద్రం వద్ద విద్యుత్ వినియోగదారులు బిల్లులు చెల్లించడానికి గురువారం ఉదయం ఎనిమిది గంటలకే బిల్లు కేంద్రం వద్దకు వినియోగదారులు వచ్చారు. కానీ ఇక్కడున్న బిల్లు ఆపరేటర్ సెలవు పై వెళ్లడంతో గంటల తరబడి వినియోగదారులు ఎదురుచూశారు. 11 గంటల వరకు చూసి వినియోగదారులు వెళ్లిపోయారు. ఈ విషయంపై పలువురు వినియోగదారులు విద్యుత్ అధికారులు దృష్టికి తీసుకెళ్లగా బిల్లు కేంద్రంలో పనిచేస్తున్న ఆపరేటర్ లీవ్ పై వెళ్లారని తెలిపారు. విద్యుత్ శాఖ నిబంధనలు ప్రకారం బిల్లు ఇచ్చిన 15 రోజు లోపల బిల్లు చెల్లించనిచో ఎటువంటి అదనపు చార్జీ పడవని నిబంధన ఉంది. 15 రోజులు తర్వాత బిల్లు కట్టినచో అదనపు చార్జీలు ఉంటాయని నిబంధన ఉంది. విద్యుత్ బిల్లులు చెల్లించని వినియోగదారుల సర్వీసులు తొలగించబడతాయని విద్యుత్ శాఖ నిబంధనలు గతంలో ఫోన్ పే. గూగుల్ పే ద్వారా నేరుగా విద్యుత్ బిల్లులు చెల్లించేవారు. విద్యుత్ శాఖ ఇటీవల యాప్ ప్రకటించడంతో యాప్ ద్వారా విద్యుత్ బిల్లులు కొంతమంది చెల్లిస్తున్నారు. చాలామంది విద్యుత్ వినియోగదారులు వెసులుబాటు లేకపోవడంతో చెన్నూరు లో ఉన్న విద్యుత్ బిల్లు కేంద్రం వద్ద చెల్లిస్తున్నారు. చెన్నూరు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన విద్యుత్ వినియోగదారులు బిల్లులు చెల్లించేందుకు కేంద్రం వద్దకు వస్తూ ఉంటారు. కానీ ఇక్కడ ఒకరు మాత్రమే ఉన్నారు. ఇక్కడ పనిచేసే సిబ్బంది సెలవు పై వెళ్తే వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు మరో సిబ్బందిని ఏర్పాటు చేయాలని విద్యుత్ వినియోగదారులు డిమాండ్ చేస్తున్నారు.

# ఉర్దూ భాషాభివృద్ధి, సమస్యలకు సలహాలు పంపండి

### - చీఫ్ ప్యాట్రన్ అమీర్ బాబు



**కడప – సూర్య వాస్తవం:**

కడప నగరంలోని ఎస్కేఆర్ మహిళ డిగ్రీ కళాశాలలో ఈనెల 9 , 10 తేదీలలో జరగబోవు ఉర్దూ భాష జాతీయ సెమినార్ లో చర్చించుటకు గాను ఉర్దూ భాషాభివృద్ధి, ఉర్దూ భాష , ఉర్దూ పాఠశాలల, కళాశాలల, విశ్వవిద్యాలయాలలో ఉన్న సమస్యలపై చర్చించుటకు సలహాలు, సూచనలు పంపించవలసినదిగా ఉర్దూ భాష అభిమానులకు జాతీయ సెమినార్ చీఫ్ ప్యాట్రన్ అమీర్ బాబు కోరారు. గురువారం ఉదయం రహమతియ ఫంక్షన్ హాల్ లో పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అమీర్ బాబు మాట్లాడుతూ సలహాలు సూచనలు అంజుమన్ తరఖీ ఉర్దూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ హిదాయతుల్లా సెల్ నంబర్ 9000757727 కు పంపించాలని కోరారు. జాతీయ సెమినార్ లో భాగంగా 9వ తేదీ ఉదయం ప్రజా ప్రతినిధులతో ప్రారంభ సభ, మధ్యాహ్నం ఉర్దూ భాషాభివృద్ధిలో ప్రభుత్వం యొక్క పాత్ర, సాయంత్రం సెషన్ లో ఉర్దూ భాషాభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర, రాత్రి జాతీయ కవి సమ్మేళనం, పదో తేదీ ఉదయం ఉర్దూ భాషాభివృద్ధిలో తల్లిదండ్రుల పాత్ర, మధ్యాహ్నం ఉర్దూ భాషాభివృద్ధిలో ఉర్దూ సంఘాల పాత్ర, సావనీర్, వివిధ రచయితల పుస్తకాల ఆవిష్కరణ, పరిశోధన పత్రాల సమర్పణ కార్యక్రమాలు జరుగుతాయని ఉర్దూ భాష అభిమానులు అందరూ తప్పక హాజరై జయప్రదం చేయాలని అమీర్ బాబు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంజుమన్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ అబ్దుల్ సత్తార్ సాహిర్, సభ్యులు అష్రఫ్ అలీ ఖాన్, నజీర్ అహ్మద్, సయ్యద్ రహమతుల్లా, సిరాజ్ బుఖారి, మక్బూల్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ

## - జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ



**అనంతపురం బ్యూరో - సూర్య వాస్తవం:** జిల్లాలో 5,05,831 మందికి దీపం 2 పథకం ద్వారా ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ చేస్తున్నామని జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ తెలిపారు. గురువారం మధ్యాహ్నం అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాలో దీపం-2 పథకం అమలుపై తీసుకుంటున్న చర్యలు గురించి పాత్రికేయుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ పాత్రికేయులతో మాట్లాడుతూ, ప్రస్తుతం దీపం -2 పథకం ద్వారా అర్హత ఉన్న ప్రతి ఇంటికి సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందన్నారు. జిల్లాలో 5,05,831 మందికి ఉచిత గ్యాస్ సిలిండర్ లను ప్రతి నాలుగు మాసాలకు ఒకటి చొప్పున సంవత్సరానికి మూడు సిలిండర్లు ఉచితంగా అందజేయడం జరుగుతుందన్నారు. ప్రతి సంవత్సరం ఏప్రిల్ -జూలై మధ్యకాలంలో ఒకటి ,ఆగస్టు -నవంబర్ మధ్యకాలంలో ఒకటి ,డిసెంబర్-మార్చ్ మధ్య కాలంలో ఒక గ్యాస్ సిలిండర్ చొప్పున మూడు సీలిండర్లు ఉచితంగా అందజేస్తారన్నారు. మొదటి ఉచిత సిలిండర్ కు 2025, మార్చి 31 వరకు వ్యవధి ఉన్నందున వినియోగదారులు ఎవరు కంగారు పడాల్సిన పనిలేదని జాయింట్ కలెక్టర్ తెలిపారు. ఒకే ఇంట్లో బహుళ గ్యాస్ కనెక్షన్లను కలిగి ఉన్నప్పటికీ, ఒక గ్యాస్ కనెక్షన్ కే పథకం వర్తిస్తుందన్న విషయాన్ని ప్రతి వినియోగదారుడు గుర్తుంచుకోవాలన్నారు. ఇందుకోసం ప్రత్యేకించి ఎక్కడ దరఖాస్తు చేయవలసిన పనిలేదని,ఆధార్ కార్డు ఇవ్వాల్సిన అవసరం లేదని,ఇప్పటికే గ్యాస్ కనెక్షన్ కు వినియోగదారుల ఆధార్ కార్డు బ్యాంక్ అకౌంట్ లింక్ అయి ఉంటుంది కాబట్టి ఆటోమేటిక్ గా ప్రభుత్వం ద్వారా అర్హులైన వారందరికీ వారు ఆధార్ లింక్ చేసిన మొబైల్ నెంబర్ కు గ్యాస్ బుక్అయినట్లు ఎస్ఎంఎస్ లు వస్తాయన్నారు. గ్యాస్ సిలిండర్ వినియోగదారునికి అందించిన 48 గంటలలోపు రాయితీ మొత్తం వారి వారి బ్యాంకు ఖాతాకు జమవుతుందన్నారు. ఈ క్రమంలో ఎవరికైనా ఏదైనా సమస్యలు ఉత్పన్నమైతే వారు టిటోల్ ఫ్రీ నెంబర్ '1967' కు గాని, గ్రామ వార్డు సచివాలయాల్లో గాని లేదా పిజిఆర్ఎస్ పరిష్కార వేదికలో కానీ ఫిర్యాదు చేయవచ్చన్నారు. ప్రతి ఒక్కరూ ఈ కేవైసీ తప్పనిసరిగా చేయించాలని, వారి ఇంటి వద్దకు గ్యాస్ సిలిండర్ పంపిణీకి డెలివరీ బాయ్స్ వచ్చినప్పుడు ఈ కేవైసీ చేయించాలన్నారు. కొత్త కార్డులు ఉన్నవారికి ఈకేవైసీ చేయించిన తర్వాత మాత్రమేవారికి ఉచిత గ్యాస్ సిలిండర్లు అందజేస్తారన్నారు. ఈ సందర్భంగా డిఎస్ఓ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నిన్నటి సాయంత్రం వరకు 93,128 గ్యాస్ సిలిండర్ కోసం బుకింగ్ చేయగా, 55,925 మందికి గ్యాస్ సిలిండర్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. మిగిలిన వారికి త్వరలోనే పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో అర్హత కలిగిన వారికి శాఖా పరంగా ఉన్న రేషన్ కార్డుల డాటాలతో సరి పోల్చి జిల్లాలోని వివిధ ఆయిల్ కంపెనీలకు జాబితాలను పంపడం జరిగిందన్నారు. అంతేకాకుండా నియోజకవర్గాల వారిగా అర్హత ఉన్న వారి జాబితాలను ఆర్టీవోలకు, తహసిల్దార్లకు, గ్యాస్ ఏజెన్సీలకు కూడా పంపడం జరిగిందన్నారు. దీపం-2 పథకం కింద ఇంకా అర్హత ఉన్న వారిసంఖ్య కూడా పెరిగే అవకాశం ఉందన్నారు. అలాగే వివిధ స్కీముల కింద గ్యాస్ కనెక్షన్లు మంజూరు అయిన వారు వారి యొక్క కనెక్షన్లను దీపం-2 పథకం కింద లింక్ అయి ఉండాలన్నారు.

# పంట నష్టపరిహారం వెంటనే ఇవ్వాలి



**రాప్తాడు - సూర్య వాస్తవం:** అధిక వర్షాల వలన పంటలు నష్టపోయిన రైతులకు వెంటనే పంట నష్టపరిహారం అందించి ఆదుకోవాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బాల రంగయ్య పేర్కొన్నారు. రాప్తాడు మండల కేంద్రం నందు రాప్తాడు, అనంతపురం రూరల్ మండల కమిటీల ఆధ్వర్యంలో మహాసభలను నిర్వహించి ప్రాంతీయ కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బాల రంగయ్య, సావిత్రమ్మ హాజరయ్యారు. ప్రాంతీయ కమిటీ కార్యదర్శిగా మన్నీల రామాంజనేయులు ఎన్నుకున్నారు. అలాగే 9 మందితో కమిటీ ఏర్పాటు చేశారు. ఈ సంధర్భంగా మాట్లాడుతూ హంద్రీనీవా కాలువ ద్వారా రోజు 6 వేల క్యూసెక్కులు నీరు తీసుకురావడం కోసం కాలువలు వెడల్పు చేయాలి. పిల్లకాలువల ద్వారా చివరి ఆయకట్టు వరకు సాగునీరు తాగునీరు అందించే విధంగా బడ్జెట్ లో రూ.7000 కోట్లు నిధులు కేటాయించాలి అని అన్నారు. ఇండ్లు లేని వారికి మూడు సెంట్లు ఇళ్ల స్థలాలు కేటాయించాలి. ప్రస్తుతం మార్కెట్ లో ఉన్నటువంటి ముడి సరుకు ఆధారంగా ఇల్లు కట్టుకోవడానికి రూ.6 లక్షల కేటాయించాలి. ఉపాధి హామీ చట్టంలో అవినీతికి పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. 200 రోజుల పని దినాలు రోజు కూలీ రూ. 600 ఇవ్వాలి. ఖరీఫ్ లో అధిక వర్షాలు వల్ల పంటలు నష్టపోయిన రైతులకు పంట నష్టపరిహారం ఇవ్వాలి 2023-24 సంవత్సరం పంటల బీమా వెంటనే రైతు ఖాతాలోకి జమ చేయాలి. స్థానిక సమస్యలు సిసి రోడ్లు వీధిలైట్లు, డ్రైనేజీ స్మశాన స్థలాల సమస్యలు వెంటనే పరిష్కరించాలి. భవన నిర్మాణం ఆటో టిప్పర్ డ్రైవర్ల, హమాలీ కార్మికుల సమస్యలు పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. ఎస్.కె యూనివర్సిటీలో స్థానికంగా ఉన్నటువంటి సమస్యలు పరిష్కరించాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ కమిటీ సభ్యులు ఏం.పోతులయ్య, సిద్దయ్య మధు పుష్పరాజు మల్లేశు రాయమ్మ సుబ్బారావు, రాజు తదితరులు పాల్గొన్నారు.

# అనంతపురంలో ట్రాఫిక్ కష్టాలు



**అనంతపురం క్రైం - సూర్య వాస్తవం:** అనంతపురం పట్టణంలో ట్రాఫిక్ సమస్య నానాటికీ తీవ్రమవుతోంది. నగర ప్రజలు నిత్యం ట్రాఫిక్ చిక్కులతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోజురోజుకు వాహనాల రద్దీ పెరిగిపోయి ట్రాఫిక్ కష్టాలు తీవ్రమవుతున్నాయి. దీంతో ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతు న్నాయి. పట్టణంలో పెరుగు తున్న ట్రాఫిక్ సమస్యను ఉన్నతాధికారులకు తెలిసి కూడా చర్యలు తీసుకోవడంలో విఫలమౌతున్నారన్న వాదనలు వినిపిస్తున్నాయి. సాయంకాలం 6 దాటితే చాలు ట్రాఫిక్ సమస్యతో నగర ప్రజలు నలిగిపోతున్నారు. ముఖ్యంగా పాతూరు, సప్తగిరి సర్కిల్, నడిమి వంకా, తాడిపత్రి బస్ స్టాండ్ తదితర వీధుల్లో నిత్యం ట్రాఫిక్ సమస్య ఉత్పన్నమౌతోంది. వ్యాపారులు దుకాణాల ముందు ఎవరి ఇష్టానుసారంగా వారు వ్యవహరి స్తున్నారు. ఇక వర్షం పడితే ప్రధాన రహదారులు చిన్నపాటి కుంటను తలపిస్తు న్నాయి. దీంతో ప్రమాదాలు ఎక్కువగా చోటు చేసుకుంటున్నాయి. ఇప్పటికైనా ఈ సమస్య శాశ్వత పరిష్కారానికి అధికా రులు, ప్రజా ప్రతినిధులు ప్రత్యేక దృష్టి సారించాలని ట్రాఫిక్ సమస్యను తీర్చాలని పట్టణ ప్రజలు, వాహనదారులు, కోరుతున్నారు.

### తాగునీటి కొరతను తీర్చడానికి

## ఓవర్ హెడ్ ట్యాంకుకు భూమి పూజ



**పత్తికొండ - సూర్య వాస్తవం:** పత్తికొండ మండలంలోని పుచ్చకాయల మాడ గ్రామంలో సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీలలో భాగంగా తాగునీటి కొరతను తీర్చడానికి ఓవర్ హెడ్ ట్యాంకు కు భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు ఎమ్మెల్యే కేఈ శ్యాం కుమార్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఈ శ్యామ్ కుమార్ మాట్లాడుతూ గత నెల కర్నూలు జిల్లా పుచ్చకాయల మాడ గ్రామానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సామాజిక పెన్షన్ల పంపిణీలో భాగంగా పుచ్చకాయలవాడ గ్రామాన్ని రాష్ట్రంలోని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. ఆ హామీలలో భాగంగా గురువారం నాడు ఓవర్ హెడ్ ట్యాంకు కు భూమి పూజ చేశామని ఎమ్మెల్యే అన్నారు. దానితో పాటు గ్రామంలో కమ్యూనిటీ హాలు సీసీ రోడ్ల నిర్మాణాలు ప్రభుత్వ హైస్కూల్ కు కాంపౌండ్ వాల్ నిర్మిస్తామన్నారు. పుచ్చకాయల మాడ గ్రామం తో పాటు హొసూర్, బురుజుల గ్రామాలకు లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా పొలాలకు సాగునీరు అందించి ఈ గ్రామాలను సస్యశ్యామలం చేస్తామని అన్నారు. పుచ్చకాయల మడ గ్రామాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే కే ఈ శ్యాం కుమార్ తెలిపారు.

## పత్తికొండ డివిజన్లో సబ్ కోర్టును ఏర్పాటు చేయాలి




**పత్తికొండ - సూర్య వాస్తవం:** పత్తికొండ డివిజన్ పరిధిలో సబ్ కోర్టును ఏర్పాటు చేయాలని న్యాయశాఖ మంత్రి ఫరూక్ ను నంద్యాల లో మంత్రి క్యాంపు కార్యాలయంలో పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాం కుమార్ మరియు పత్తికొండ న్యాయవాదులు కలిశారు. నంద్యాలలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో పత్తికొండ డివిజన్ హెడ్ క్వార్టర్ లో సబ్ కోర్టు ఏర్పాటు చేయాలని మంత్రికి ఎమ్మెల్యే ద్వారా నిధిపత్రం సమర్పించారు. డివిజన్ ఏర్పడి ఐదు సంవత్సరాలు కావస్తున్న పత్తికొండలో అప్పటి వైసిపి ప్రభుత్వం సబ్ కోర్టు ఏర్పాటు చేయలేదని న్యాయవాదులు ఎమ్మెల్యే కె శ్యామ్ కుమార్ దృష్టికి తీసుకువచ్చారు. దానికి స్పందించిన ఎమ్మెల్యే కేఈ శ్యామ్ కుమార్ ఈరోజు న్యాయశాఖ మంత్రి ఫరూక్ గారిని గౌరవంగా కలిసి పత్తికొండ డివిజన్ హెడ్ క్వార్టర్ లో సబ్ కోర్ట్ ఏర్పాటు చేయాలని మంత్రిని కోరారు. దానికి న్యాయశాఖ మంత్రి ఫరూక్ సానుకూలంగా స్పందించి త్వరలోనే పత్తికొండలో సబ్ కోర్టు ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పత్తికొండ బార్ అసోసియేషన్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## టీడీపీ సభ్యత్వం వేగవంతం



**పామిడి - సూర్య వాస్తవం:** తెలుగుదేశం పార్టీ సభ్యత్వంతో కార్యకర్తల కుటుంబానికి భరోసా రూ.100 రుసుముతో సభ్యత్వ నమోదు చేసుకోవా లని, పామిడి పట్టణ టిడిపి 13 వార్డులో బొల్లు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో వార్డు సభ్యత్వం నమోదు కార్యక్రమం పాల్గొని ప్రమాదవశాత్తు మరణించిన వారికీ బీమా సహాయం 2 లక్షల ఉండేదని ప్రస్తుతం 5 లక్షలకు పెంచారని మీ కుటుంబలకు భద్రత ఉంటుందని వెల్లడించారు. మరణించిన వారికి మట్టి ఖర్చులకోసం తక్షణ సహాయంగా 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించడంతో పాటు, కుటుంబ పెద్దను కోల్పోయిన పిల్లల కోసం ఉన్నత చదువులు అందిస్తుందని తెలియజేశారు. కుటుంబ సభ్యులకు సభ్యత్వ నమోదును చేయించారు. ఈ కార్యక్రమం బొల్లు శ్రీనివాస్ రెడ్డి, బొమ్మ మోహన్, నారాయణస్వామి, ఎర్రి స్వామి పురుషోత్తం, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## నీలూరులో బీజేపీ సభ్యత్వ నమోదు



**పామిడి రూరల్ - సూర్య వాస్తవం:** పామిడి మండలంలోని నీలూరు గ్రామంలో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) సభ్యత్వ నమోదు చేపించడం జరిగింది. నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాల ద్వారా అనుచిత లబ్ది పొందుతున్నాం అని హర్షం వ్యక్తం చేస్తూ పెద్ద ఎత్తున స్వచ్ఛందంగా ముందుకు వస్తు బీజేపీ ప్రాథమిక సభ్యత్వం పొందడానికి నీలూరు గ్రామ వాసులు ఉత్సుకత చూపడం ఆనందంగా అనిపించింది. ఈ కార్యక్రమంలో రాజశేఖర్ గౌడ్ బీజేపీ మండల అధ్యక్షులు అంజి నాయక్ బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు లక్ష్మీదేవి పాల్గొన్నారు.

## నూతన హోటల్ ప్రారంభోత్సవం



**గుత్తి - సూర్య వాస్తవం:** గుత్తి పట్టణ మండల పరధి లో ఉన్నటువంటి జక్కలచెరువు గ్రామం లోని ప్రతాప్ ఆహ్వానం మేరకు నూతన హెూటల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గుంతకల్లు నియోజకవర్గ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తనయుడు గుమ్మనూరు ఈశ్వర్ ఈ కార్యక్రమనికి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో గుత్తి మండలం, తెలుగుదేశం పార్టీ, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కమ్యూనిటీ వైద్యశాలకు సర్జికల్ సామాగ్రి వితరణ



**పామిడి - సూర్య వాస్తవం:** గురువారం రోజున పామిడి పట్టణం లోని సత్యసాయి సేవ సమితి వారు స్థానిక ప్రభుత్వ కమ్యూనిటీ వైద్యశాల కు అవసరమైన సర్జికల్ సామాగ్రిని నేడు అందజేశారు. సుమారు 20వేల రూపాయలు విలువచ్చేసే సామాగ్రి ని వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ శివ కార్తీక్ రెడ్డి కి ఆ సంఘం అధ్యక్షులు కె. విశ్వనాథ్ అందించారు. కార్యక్రమంలో డాక్టర్లు నాగేంద్ర, కుమార్, అనంతపురం జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు కె. నారాయణ మూర్తి, వాసవి మాతృ మండలి అధ్యక్షురాలు కె. రాజేశ్వరి సత్య సాయి సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా కంగాటి శ్రీదేవమ్మ జన్మదిన వేడుకలు



**పత్తికొండ - సూర్య వాస్తవం:** పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ జన్మదిన వేడుకలు కర్నూల్ లోని అమే స్వగృహంలో ఘనంగా నిర్వహించారు నియోజకవర్గంలోని పత్తికొండ, తుగ్గలి, మద్దికేర, క్రిష్ణగిరి, వెల్దుర్తి మండలాల నుంచి వైఎస్ఆర్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలివచ్చారు. గజమాలలు పూలబొక్కెలు, కేకులతో తమ అభిమాన నాయకురాలుకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఎంపీపీ నారాయణ దాసు జైచంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దహన సంస్కారాలకు అంబేద్కర్ సేవాసమితి ఆర్థిక సహాయం



**చెన్నూరు - సూర్య వాస్తవం:** మండలంలోని రామనపల్లెలో ఎస్సీ కాలనీ కి చెందిన కాకి ఓబులమ్మ అనే మహిళ గురువారం అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. ఈ విషయాన్ని రామనపల్లి ఎస్సీ కాలనీ ప్రజలు అంబేద్కర్ సేవా సంఘం సభ్యులకు తెలియజేయగా వారు వెంటనే స్పందించి ఓబులమ్మ మృతదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు, అనంతరం వారు ఓబులమ్మ కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ ఓబులమ్మ దహన సంస్కారాల నిమిత్తం రెండు వేల రూపాయలు ఆర్థిక సహాయం జరిగింది. ఈ సందర్భంగా అంబేద్కర్ సేవా సమితి అధ్యక్షులు టి.గురయ్య మాట్లాడుతూ, మృతురాలి కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సేవా సంఘం సభ్యులు సెక్రెటరీ పెంచలయ్య, కోశాధికారి వెంబడి బ్రహ్మం, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నిందితుడికి జీవిత ఖైదు..



**మదనపల్లె క్రైమ్ - సూర్య వాస్తవం:** అమ్మమ్మ పై అత్యాచారం చేసి ఆపై దారుణంగా హత్య చేసిన కామాంధుడికి చిత్తూరు జిల్లా కోర్టు (పొక్సో ) న్యాయమూర్తి ఎన్.శాంతి జీవిత ఖైదు విధిస్తూ గురువారం సంచలన తీర్పు చెప్పారని మదనపల్లె రూరల్ సర్కిల్ సీఐ రమేష్ తెలిపారు. సీఐ కథనం మేరకు... అన్నమయ్య జిల్లా, తంబళ్లపల్లి నియోజకవర్గంలోని కురబలకోట మండలం, ముదివేడు పంచాయతి, సద్ది కూటి వారిపల్లికి చెందిన జగిలి ఇంద్ర ప్రసాద్ (30) 2018 సంవత్సరం లో అదే ఊరిలో ఉండే తన అమ్మమ్మ పై అత్యాచారానికి పాల్పడడమే కాకుండా దారుణంగా హత్య చేసి హతమార్చినట్లు తెలిపారు. అప్పటి సీఐ, ప్రస్తుత సీఐ రమేష్ కేసు నమోదు చేసి, దర్యాప్తు అనంతరం నింధితుడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు అనంతరం నేరస్తుడిని అరెస్టు చేసినట్లు సీఐ తెలిపారు. కాగా చిత్తూరు జిల్లా కోర్టు (పొక్సో) లో కేసు విచారణ జరిగిందని చెప్పారు. పూర్వాప రాలను విచారించిన న్యాయమూర్తి ఎన్.శాంతి నిందితుడి పై నేరం రుజువు కావడంతో జగిలి ఇంద్రప్రసాద్ కు యావజ్జీవ శిక్ష విధిస్తూ సంచలన తీర్పు చెప్పారని సీఐ రమేష్ తెలిపారు

# కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి పనిచేయాలి

## - అన్నమయ్య డిసిసి అధ్యక్షుడు గాజుల భాస్కర్



**రాయచోటి - సూర్య వాస్తవం:** పీసిసి అధ్యక్షురాలు వై.ఎస్.షర్మిలరెడ్డి జిల్లాల వారీగా పార్టీ ముఖ్య నేతలతో గురువారం విజయవాడలోని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆంధ్ర రత్న భవనములో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అన్నమయ్య జిల్లా కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అన్నమయ్య జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు గాజుల భాస్కర్ ను జిల్లా పార్టీ శ్రేణులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గాజుల భాస్కర్ మాట్లాడుతూ సన్మానాలు సత్కారాలు ముఖ్యం కాదు పార్టీ బలోపేతమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త ఒక సైనికుడు లాగ పోరాడి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టి ముందుకు సాగాలన్నారు. పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిలా రెడ్డి ని పార్టీ ప్రతి కార్యకర్త అండగాలి నిలిచి ముందుకు నడిపించి పార్టీ అభివృద్ధి కోసం పాటుపడాలన్నారు. రాహుల్ గాంధీ ని దేశ ప్రధానిగా చూడాలన్న లక్ష్యంతో అందరూ పార్టీ కోసం పని చేయాలన్నారు. కార్యక్రమంలో అమంగమయ్య జిల్లా కాంగ్రెస్ పార్టీ నేతలు పాల్గొన్నారు.

# కేజీబీవీ విద్యార్థినులకు రుతుశ్రావంపై అవగాహన



**దువ్వూరు - సూర్య వాస్తవం:** ఆడపిల్లలు ప్రతినిలా వచ్చే రుతు శ్రావణులపై అవగాహన కల్పించినట్లు ప్రభుత్వ వైద్యాధికారులు డాక్టర్ వికసిత, డాక్టర్ రోషిణి లు పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో చదువుతున్న విద్యార్థినులకు రుతు శావణులపై అవగాహన కల్పించిన డాక్టర్ వికసిత, డాక్టర్ రోషిణి , మంచి పౌష్టికాహారం తీసుకోవాలని విద్యార్థినిలు పరిశుభ్రత పాటించాలని డాక్టర్లు తెలిపారు. అలాగే విద్యార్థినిలు భోజనం చేసే వంటశాలను పరిశీలించారు మరుగుదొడ్లను కూడా పరిశీలించి ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటించాలని భోజనం తినేముందు చేతులు పరిశుభ్రంగా చేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ బుక్కే శ్రావణి, ఏఎన్ఎం మల్లీశ్వరి మాధవి లత ఆశా కార్యకర్త పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

# గురుతర బాధ్యతతో మహిళ అక్షరాస్యతను పెంచండి

## నార్పల ఉల్లాస్ శిక్షణ శిబిరంలో అధికారులు

**నార్పల- సూర్య వాస్తవం:** ప్రభుత్వం ఉల్లాసపతకం ద్వారా మండలంలోని మహిలాసంఘ నిరక్షరాస్యులు లో అక్షరాస్యని పెంచడానికి సంకల్పించిందని వెలుగు డిఆర్డిఏ పిడి ఈశ్వరయ్య, జిల్లా అడల్ట్ ఎడ్యుకేషన్ పిడి ఆంజనేయులు తెలిపారు. మండల కేంద్రమైన నార్పల లోని వెలుగు కార్యాలయంలో ఏపీఓ తిప్పమ్మ ,అడల్ట్ ఎడ్యుకేషన్ సూపర్వైజర్ ఉషారాణి ఆధ్వర్యంలో ఎంపీడీఓ గంగావతి అధ్యక్షతన శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా వక్తలు మాట్లాడుతూ మహిళా సంఘాలలో నిరక్షరాస్యులుగా ఉన్న వారిని అక్షరాసులుగా చేయడానికి వాలంటీర్లు ఏర్పాటు చేసిందన్నారు. దాదాపుగా 1867 మందికి గాను దాదాపుగా 150 మందివాలంటీర్లు ఏర్పాటు చేసి వారి వల్ల వీరికి విద్యాబోధన చేయడానికి శిక్షణ తరగతులు అందజేస్తున్నామన్నారు. ముఖ్యంగా వీరిలో సరళమైన పదాలలో బోధించడంతోపాటు మెరుగైన అక్షరాస్యత వలన సంఘ సభ్యులకు రుణాలు పెట్టుబడులు, ఆర్థిక నిర్వహణ సంబంధించిన సమాచారం తెలియజేయడం కోసం అంతేకాకుండా డిజిటల్ అక్షరాస్యత వలన సమర్థమైన సురక్షితమైన ఆర్థిక లావాదేవీలు సులభతరం చేస్తుందన్నారు. బ్యాంకింగ్ ప్రక్రియలకు అవసరమైన సమయమును కృషిని తగ్గిస్తుందన్నారు. క్రియాత్మక అక్షరాస్యత వలన ఆర్థిక విషయాలపై అవగాహన పెరిగి సమర్థవంతంగా మాట్లాడానికి




సంఘ మహిళల్లో సాధికారత, విశ్వాసాన్ని పెంపొందిస్తుందని వారు తెలిపారు. అనంతరం మహిళా వాలంటీర్లను సంఘ సభ్యులలో నిరక్షరాస్యులను ఎలా చైతన్యవంతం చేయాలో అడిగి తెలుసుకున్నారు. సామాజిక సేవా కార్యకర్త పాత్రికేయులు లక్ష్మీనారాయణ ఆలపించిన సామాజిక గీతాలు సభికులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ గంగావతి, ఏపీఓ తిప్పమ్మ అడల్ట్ ఎడ్యుకేషన్ సూపర్వైజర్ ఉషారాణి, ఐసిడిఎస్ సూపర్వైజర్లు సునాలని, మధుమాలిని మండలరెండవ విద్యాధికారి పేట నారపరెడ్డి, సీసీలు రామకృష్ణ, రామచంద్ర ,పుల్లారెడ్డి, శ్రీరాములు, కోటేశ్వరమ్మ, వాలంటీర్లు సోషల్ వెల్ఫేర్ కార్యదర్శిలు తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి రవాణా ముఠా అరెస్టు

**అనంతపురం క్రైం (సూర్య వాస్తవం):** గంజాయి విక్రేతలపై 4వ పట్టణ పోలీసులు ఉక్కు పాదం మోపారు. ఇందుకు సంబంధించిన వివరాలను అదనపు ఎస్పీ డివి.రమణమూర్తి గురువారం నాడు స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. అరెస్టైన వారిలో ఒడిస్సాలోని కొరపాట్ జిల్లాకు చెందిన దిలీప్ బంక, అనంతపురానికి చెందిన సాకే వినయ్ కుమార్ అలియాస్ తలకాయ, అలియాస్ విన్ని, సయ్యద్ జబ్బార్ అలియాస్ దుబ్బి, ఎం.రమేష్ అలియాస్ రమ్మి, పప్పూరు జయరాం, సురేష్ బాబు, అహ్మద్ పర్వాన్, అప్పేచెర్ల మహీంద్ర అలియాస్ మహి, చెవిటి ప్రదీప్, గుంతకల్లు కు చెందిన సి.భాస్కర్ ఉన్నారు. వీరి నుంచి 20 కిలోల గంజాయి, కారు, 2 బైకులు, 11 సెల్ ఫోన్లు, రూ. 2,500/- నగదు స్వాధీనం చేసుకున్నారు.అనంత జిల్లాలోకి గాంజా రావడంలో దిలీప్ బంక కీలక నిందితుడు. ఆంధ్ర- ఒడిస్సా సరిహద్దుల్లోని గ్రామానికి చెందిన ఇతను ఆ ప్రాంతంలో పండించిన గంజాయిని తక్కువ ధరలకు కొనుగోలు చేయడం ఆ సరుకును ఆల్టో కారులో అక్రమంగా అనంతపురానికి తరలిస్తాడు. కిలో గంజాయి రూ. 5 వేలు ప్రకారంగా ఈ ముఠాలోని మిగితా నిందితులకు విక్రయిస్తున్నాడు. దిలీప్ బంకతో కొనుగోలు చేసిన గంజాయిని మిగితా 10 మంది నిందితులు వేర్వేరుగా అనంతపురం పట్టణం మరియు జిల్లాలోని మిగితా ప్రాంతాలకు విక్రయిస్తున్నారు. ఈనేపథ్యంలో జిల్లా ఎస్పీ ప్రత్యేక దృష్టి సారించి సరఫరాదారులు, విక్రేతలపైనే కాకుండా గంజాయి




వినియోగదారులపై కూడా చర్యలు తీసుకుంటున్నారు. గంజాయి సేవించే అలవాటు ఉన్న కొందరు విద్యార్థులను గుర్తించి ఇటీవలే వారి తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని మొదటి తప్పుగా హెచ్చరించి పంపారు. మళ్లీ అదే పంథా కొనసాగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సూచించారు. గంజాయి అక్రమ రవాణా, విక్రయాలపై ప్రత్యేక నిఘా వేయాలని జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాలు జారీ చేశారు. అనంతపురం డీఎస్పీ వి.శ్రీనివాసరావు పర్యవేక్షణలో స్థానిక నాల్గవ పట్టణ సి.ఐ కనుమురి సాయినాథ్ ఆధ్వర్యంలో సిబ్బంది ప్రత్యేక బృందంగా ఏర్పడి ప్రత్యేక నిఘా వేశారు. పక్కా రాబడిన సమాచారంతో ఈ 11 మంది ముఠాను అరెస్టు చేశారు. ఈ దర్యాప్తు లో ఉన్న పోలీసు అధికారులకు జిల్లా ఎస్పీ పి.జగదీష్ అభినందించారు.

# పత్తికొండకు నిధులు తీసుకురండి

**పత్తికొండ- సూర్య వాస్తవం:** పత్తికొండ నియోజకవర్గ అభివృద్ధి మరియు సాధికారత కోసం తీసుకోవాల్సిన చర్యలపై స్థానిక ఎమ్మెల్యే కేఈ శ్యామ్ కుమార్ కి పత్తికొండ యువత మరియు పత్తికొండ నియోజకవర్గ ప్రజల తరుపున పత్తికొండ కాంగ్రెస్ కమిటీ ద్వారా లేఖ వ్రాయడం జరిగింది. పత్తికొండ నియోజకవర్గంలో యుద్ధ ప్రాతిపదికన యువత కోసం ఉచిత డీఎస్సీ కోచింగ్, బాలికల, బాలుర వసతి గృహాలు, అన్న క్యాంటీన్, త్రాగునీటి సమస్య, తుగ్గలి మండలంలో మోడల్ స్కూల్, లక్కసాగరం లో హై స్కూల్, పత్తికొండ లో వాల్మీకి భవన్, డాక్టర్ల కొరత పైన చర్యలు తీసుకోవాలని కోరారు అలానే దీర్ఘకాలికంగా వలసల నివారణ కోసం స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాలు, డ్రైనేజీ వ్యవస్థ, రోడ్ల విస్తీరణ



మరియు నిర్మాణాలు, చెరువులను పిల్ల కాలువలు ద్వారా నింపడం, ప్రతి గ్రామంలో డిజిటల్ లైబ్రరీ, నియోజకవర్గానికి కార్పస్ నిధులు, నియోజకవర్గంలో కేంద్రీయ విద్యాలయం, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, వృత్తి విద్యా కోర్సులు, మద్దతు ధర కోసం రియల్ టైమ్ మార్కెట్లు, టమోటా ప్రాసెసింగ్ యూనిట్, ఆటోమొబైల్ అసెంబ్లింగ్ యూనిట్, స్పోర్ట్స్ కాంప్లెక్స్ లాంటి వాటి కోసం ఈ నెల 11న నుండి జరగనున్న అసెంబ్లీ సమావేశాల్లో నియోజకవర్గం తరుపున ప్రభుత్వాన్ని కోరాలని వీటిపైన నిబద్ధతతో కృషి చేయాలని, నియోజకవర్గ అభివృద్ధి కోసం పార్టీలకు అతీతంగా కలిసి పనిచేస్తాం అని లేఖ ద్వారా తెలియజేసారు.

# నవజాత శిశువులకు పరీక్షలు

**అనంతపురం బ్యూరో-సూర్య వాస్తవం:** అనంతపురంలోని ప్రభుత్వ సర్వజనాస్పత్రిలో రాష్ట్రీయ బాల స్వస్థ ఆరోగ్య కార్యక్రమంలో భాగంగా నవజాత శిశువులకు పరీక్షలు నిర్వహించారు.జిల్లా పర్యవేక్షణ అధికారి డాక్టర్ నారాయణస్వామి ఆధ్వర్యంలో కడపలోని పుష్పగిరి కంటి ఆస్పత్రి వారి సహకారంతో బరువు తక్కువగా పుట్టిన, నెలలు నిండక ముందే పుట్టిన పిల్లలు, గుండె లోపం, రక్తహీనత ఇతర వ్యాధులతో బాధపడుతున్న పిల్లలను సమీకరించి వారికి కంటి రెటీనా పరీక్షలను 'రెడ్ కామ్' అనే పరికరంతో స్క్రీన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 27 మంది పిల్లలను పరీక్షించగా ,అందులో 11 మంది పిల్లలకు సమస్య



ఉన్నట్టు గుర్తించారు.వీరిని రెండు వారాల తర్వాత మళ్లీ పరీక్షించి రెటీనా మెచ్యూరిటీ పొందకపోతే వీరికి ఉచితంగా చికిత్స చేస్తామని ప్రకటించారు.ప్రపంచ నవజాత శిశు సంరక్షణ ముఖ్య అతిథిగా అయిన అనంతపురం జిల్లా సీనియర్ సివిల్ జడ్జి శివప్రసాద్ యాదవ్ హాజరయ్యారు.నవజాత పిల్లలకు అందిస్తున్న సేవల గురించి అడిగి తెలుసుకుని సిబ్బందిని అభినందించారు. సర్వజనాస్పత్రి ఆర్.ఎం.ఓ డాక్టర్ హేమలత.జి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈబీదేవి, సర్వజన ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వరరావు, డి సి హెచ్ ఎస్ డాక్టర్ పాల్ రవికుమార్, డాక్టర్ సంజీవప్ప,చిన్న పిల్లల వైద్య నిపణురాలు డా. శ్రీవిద్య, కంటి పరీక్షా నిపుణురాలు జ్ఞాన ప్రసన్న, మేనేజర్ రజిత, స్టాఫ్ నర్స్ దివ్య, మౌనిక పాల్గొన్నారు.